# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సోమవారం, జనవరి 20, 2025 | సంపుటి - 20 | సంచిక 110 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## పసుపు బోర్డు ప్రారంభానికి పిలవకపోవడం బాధాకరం



నిజామాబాద్: పసుపు బోర్డు ప్రకటనను స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం పసుపు బోర్డుపై కవిత మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. 2లో






# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

### మరింత సరళతరంగా ఉండేలా చర్యలు

### పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ

### కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం?






**కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది.**

న్యూఢిల్లీ :

వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు. 024 జులైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది. బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. మిగతా 2లో

# ముగిసిన సిఎం సింగపూర్ పర్యటన

### చివరి రోజుల వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు

### దావోస్‌కు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

### నేటి నుంచి వరల్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్‌కు బయలుదేరారు. సోమవారం దావోస్‌కు చేరుకునిఅక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు.

హైదరాబాద్ :

ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయలుదేరింది. సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించారు. విజయవంతమైన సింగపూర్ పర్యటన సింగపూర్‌లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. 2లో

## వెళ్లొస్తుండగా వ్యాన్ బోల్తా..

### 40 మందికి గాయాలు



2

ఆదిలాబాద్ : దైవ దర్శనానికి వెళ్లొస్తుండగా వ్యాన్ బోల్తాపడి 40 మందికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలే బోర్గావ్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నార్నూర్ మండలానికి చెందిన గిరిజనులు కెరమెరి మండలం కపిలాయి దైవ దర్శనానికి వ్యాన్‌లో బయలు దేరుతుండగా ప్రమాదం జరిగింది.

# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### డైరీ ఆవిష్కరణలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కూడు గూడు గుడ్డ..గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అలాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ, క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు.**

### ఇందిరమ్మ ఇళ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం

హైదరాబాద్ : మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాల్లో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇళ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖల్లో విలీనం చేసిందని, ఈ నేపధ్యంలో 2లో

# అమరావతికి రూ.27వేలకోట్ల సహకారం

### కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

2



అమరావతి: అమరావతికి హడ్కో ద్వారా రుణం అందిస్తున్నామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. కృష్ణా జిల్లా కొండపావు లూరులో ఆదివారం జరిగిన ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐడీఎం క్యాంపస్, ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌ను ఆయన ప్రారంభించారు.

## కాంగ్రెసోళ్లు అందుకే అందినకాడికి దండుకుంటున్నారు

### బిజెపి ఎంపి ఈటల రాజేందర్



2

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన మీద పట్టు ఉందా? అని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. అధికారుల మీద మంత్రులకు పట్టు ఉందా? అని అడిగారు. అధికారుల బ్రోకర్ల లాగా మారిపోయి వేధిస్తున్నారని, 50 వేల నుండి 2 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్ : కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎక్స్ వేదికగా విమర్శించారు. 2లో

## ప్రతిపక్షం నిలదీస్తేగానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..?

### ప్రజాపాలన దరఖాస్తులకూ రేషన్ కార్డులు

### ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం

### మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ : కుల గణన దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం అని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఏ హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..? అని ప్రశ్నించారు. పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని 2లో

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025–26 సంవత్సరానికి బడ్జెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడత బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం–1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

## ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన

వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలి మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల నిర్మాణం, అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందన్నారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గ్యారంటీల పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల థకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని,దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సీనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని అన్నారు. ఇండియా కూటమిలో ఉన్నంతవరకు వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్ కూటమి నుంచి బయటకు రాగానే ఆప్ అవినీతి పార్టీకి వారికి కనిపిస్తుందని విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ఏడాది కాలంగా తెలంగాణలోని విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు ఏడాదికాలంగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ అవే తరహాలో హామీలను ప్రజలకు ఇస్తుందని మండిపడ్డారు. ఢిల్లీ ఓటర్లను మోసం చేయడానికి ముందు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సూచించారు.

## మధ్యతరగతిపైనే పన్నుల భారం

ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం గత రెండుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మధ్యతరగతికి ప్రయోజనం కలిగించేవి ఏవీ లేవు. కేవలం స్థూల ఆర్థిక వర్గాలకే ఆ బడ్జెట్ ప్రయోజనం కల్పించింది. మధ్యతరగతి అంటే ప్రధానంగా వేతన జీవులు, పెన్షనర్లతో కూడుకున్నది. వీరంతా రానున్న బడ్జెట్‌లో తమకు ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తారన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. వినియోగం, డిమాండ్, బ్యాంకుల్లో సేవింగ్స్, చిన్నపొదుపు పథకాలు, క్యాపిటల్ మార్కెట్, ఆదాయం పన్ను కచ్చితంగా చెల్లించడం తదితర విధానాలు ద్వారా మధ్యతరగతి దేశ ఆర్థికానికి సహకరిస్తున్నారన్నది గమనించదగిన వాస్తవం. అందువల్ల కేంద్ర ఆర్థిక మంత్రి నుంచి కొన్ని ప్రయోజనాలను ఆశించడానికి వీరు అర్హులవుతారు.ముఖ్యంగా ఆర్థిక అంశాల్లో వీరికి ప్రయోజనాలు కల్పిస్తే ఎప్పటిలాగే ఆర్థికంగా తోడ్పడగలుగుతారని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే మధ్యతరగతి పైనే పన్నుల భారం అధికంగా పడుతుండటం జీర్ణించుకోలేని సమస్య. దీనికి కారణం వీరి వినియోగం డిమాండ్. వీరు కొనుగోలు చేసిన వస్తువులపై విధించే జిఎస్‌టి వీరి కొనుగోలు శక్తిని తగ్గించేస్తోంది. అధిక ఖర్చులతో మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. అందువల్ల రానున్న 2025 బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు ప్రభుత్వం కల్పిస్తుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. వ్యవస్థీకృత రంగంలోనూ ఆదాయాలు వేర్వేరుగా ఉండడంతో దేశంలోని 10.4 కోట్ల పన్ను చెల్లింపుదారులకు స్థిరమైన ఆదాయం అవసరం చాలా ఉందని ఇటీవల చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ అధ్యయనంలో తేలింది. ఇటీవల కొన్నిసంవత్సరాలుగా మధ్యతరగతి వర్గాలు కార్పొరేట్ల కన్నా చాలావరకు పన్ను భారాన్ని మోస్తున్నారు. 2023 నుంచి కార్పొరేట్ల నుంచి వచ్చే పన్ను వసూలు కన్నా వ్యక్తిగత ఆదాయ పన్ను వసూలు అత్యధికంగా ఉంటోంది. 2024లో కార్పొరేట్ల పన్ను వసూలు కన్నా వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు 15% అధికంగా కనిపించింది. దీనివల్ల ప్రత్యక్ష పన్ను వసూలు ఆదాయంలో 54% అంటే మొత్తం రూ.19.6 లక్షల కోట్లలో 10.45 లక్షల కోట్ల వరకు వ్యక్తిగత పన్ను ఆదాయ వసూలే చోటుచేసుకుంది.2024లో వ్యక్తిగత ఆదాయ పన్ను వసూలు 25% వరకు పెరగ్గా, కార్పొరేట్ ఆదాయ వసూలు 10.4 శాతం వరకే పెరుగుదల చూపించింది. అంటే ఆ మేరకు రూ. 9.1 లక్ష కోట్లు వరకు పెరుగుదల కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో ఈ తేడా మరీ ఎక్కువైంది. కార్పొరేట్ పన్ను వసూలు 2.3 శాతం, వ్యక్తిగత ఆదాయ పన్ను వసూలు 25% వృద్ధి కనిపించడం గమనార్హం. సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ఇటీవల విడుదల చేసిన డేటా ప్రకారం ఎవరైతే వార్షికాదాయం రూ. 5.5 లక్షల నుంచి రూ. 9.5 లక్షల కేటగిరిలో పొందగలుగుతున్నారో వారిపై పన్నుభారం అత్యధికంగా ఉంటోంది. ఆ కేటగిరి దాటి ఆదాయం ఉన్న వారికి పన్నుభారం తక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో మధ్యతరగతికి పన్నుభారం నుంచి వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఏర్పడుతోందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.అప్రకటిత ఆదాయం ఉన్న వారికి రూ. కోటి వరకు పన్ను చెల్లింపు వెసులుబాటు కల్పించడం, వారి నుంచే పన్ను చెల్లింపు తక్కువగా ఉండటం విమర్శలకు దారి తీస్తోంది. దీనివల్ల తక్కువ స్థాయి ఆదాయ వర్గాల నుంచే 2015 2024 మధ్యకాలంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య రెట్టింపు అయిందని తెలుస్తోంది. ప్రస్తుతం రూ. 3 లక్షల వరకు ఉన్న ఆదాయ స్లాబ్‌ను రూ. 5 లక్షల వరకు జీరో రేటు ఇన్‌కమ్ స్లాబ్‌గా సవరించాలని అంటున్నారు.ఈ పరిస్థితుల్లో మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులపై భారాన్ని తగ్గించడానికి తగిన సంస్కరణలు అవసరమన్న ప్రతిపాదనలు తెరపైకి వస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణపై బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ విధానాలు మధ్యతరగతి పన్ను చెల్లింపుదారుల్లో తీవ్ర అసంతృప్తికి ఆజ్యం పోస్తున్నాయి. గత నెల (డిసెంబర్ 2024)లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరిగింది. వివిధ రకాల పాప్‌కార్న్‌లపై వేర్వేరు జిఎస్‌టి రేట్లను విధించడం హాస్యాస్పదం అనిపించడమే కాక వినియోగదారుల్లో ఆగ్రహం కూడా వ్యక్తమైంది. అలాగే వాహనాల రీసేల్‌పై పన్నులు విధిస్తూ తీసుకున్న నిర్ణయాలపై దుమారం చెలరేగింది. ఇది ఈ ప్రభుత్వ‘పన్ను తీవ్రవాదం’ అని, ఈ పన్నుల వ్యవస్థ దోపిడీయే తప్ప మరింకేమీ కాదని వ్యాఖ్యానిస్తున్నారు.

## కాంగ్రెసోళ్లు అందుకే అందినకాడికి దండుకుంటున్నారు

7 నుంచి10 శాతం లంచం ఇస్తే తప్ప బిల్లు బయటకు రాని పరిస్థితి నెలకొందని, ఇళ్ళల్లో ఉండేవాళ్ళు కూడా దుఃఖానాలు తెరిచారని, అత్యంత అసమర్థ, అవినీతి, సమన్వయం లేని పాలన రేవంత్ రెడ్డి పాలన అని ఈటెల రాజేందర్ దుయ్యబట్టారు. మళ్ళీ అధికారంలోకి వస్తామో లేదో అని అందినకాడికి దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. జవహర్ నగర్ కూల్చివేతలపై ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. పేదల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది నిజాం సర్కార్ కాదు అని, బాస్ ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. బిజెపి నేతలు బద్దం బాల్ రెడ్డి, దత్తాత్రేయ, నరేంద్రలు అండగా నిలబడి పేదలకు ఇల్లు ఇప్పించారని, బిజెపి నాయకులు పేదలకు అండగా ఉన్న చరిత్ర ఉందని, నిర్భందాలకు ఎదిరించి నిలబడ్డారని కొనియాడారు. ఆ గూడు చెదరగొట్టాలని ప్రయత్నిస్తే ఖబర్ధార్ అని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఎదుగుదుల ఇష్టం లేనివారు అబద్దాల పుట్టిస్తారని, అలాంటి వాటిని తాము పట్టించుకోమన్నారు. మల్కాజిగిరిలో ఓడిచడం రేవంత్ జేజమ్మ తరం కాదు అని అప్పుడు చెప్పానని, ఇప్పుడు చెప్తున్నా.. రాబోయే రోజుల్లో బిజెపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. రేపటి శకం బిజెపిదిననే ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు.

## ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..?

ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదాయ పెంపు విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా కెసిఆర్ ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60 వేలు, పట్టణంలో 75 వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50 వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని పేర్కొన్నారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5 ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారని, దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కెసిఆర్ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితితోపాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్పాదాయ వర్గాలు, పేదలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేశారు. పల్లెల్లో అయినా పట్టణంలో అయినా కూలీ ఎక్కడైనా నిరుపేదే అని పేర్కొన్నారు. కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరారు. నిరుపేదలకు ఆసరాగా ఉండే రేషన్ కార్డు జారీ ప్రక్రియలో ప్రభుత్వం కోతలు విధించడం సరికాదని హరీష్‌రావు హితవు పలికారు.

## ఇకనైనా స్వేచ్ఛావాయువులు వీచాలి!

ఇజ్రాయెల్– హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో ఈ ఒప్పందం సాకారం కానున్నదనే నమ్మకం అందరిలోనూ కలుగుతోంది. వారం రోజుల క్రితం ఒప్పందం కుదిరిందనే వార్తలు వెలువడినా, కాలికి వేస్తే వేలికి, వేలికి వేస్తే కాలికి అన్న చందంలో మడత పేచీలు పెట్టడంలో సిద్ధహస్తుడిగా పేరుగాంచిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మరిన్ని రాయితీలు పొందేందుకు వీలుగా ఒప్పందంలోని అంశాలనుంచి హమాస్ వెనక్కు తగ్గుతోందని, అందువల్ల ఒప్పందం ఇంకా పూర్తిస్థాయిలో కుదరలేదని ప్రకటించడంతో ఈ ఒప్పందం అమలుపై నీలినీడలు అలముకున్నాయి. తాజాగా ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో కాల్పుల విరమణకు ముందడుగు పడింది. ఇక పూర్తిస్థాయి మంత్రివర్గం, ఆ తర్వాత ఇజ్రాయెల్ సుప్రీం కోర్టు సరేనంటే ఒప్పందం గట్టెక్కినట్టే! మూడు దశలలో అమలు కానున్న కాల్పుల విరమణ ఒప్పందం తొలి దశలో భాగంగా హమాస్ తమ చెరలో ఉన్న 33 మంది బందీలను విడుదల చేస్తే, ఇజ్రాయెల్ తమ జైళ్లలో బంధించిన పాలస్తీనియన్లలో కొందరిని వదిలిపెడుతుంది. రెండో దశలో గాజానుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగుతాయి. ఆపై మూడో దశలో భాగంగా ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో గాజా పునర్నిర్మాణ కార్యక్రమం మొదలవుతుంది. రెండో దశలో చేపట్టవలసిన కార్యాచరణపై రెండు వారాల్లో మరో దఫా చర్చలు మొదలవుతాయి. తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలోని అంశాలేవీ కొత్తవి కావు. ఇవే అంశాలపై గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌ను దారికి తెచ్చేందుకు ఖతార్, ఈజిప్టు, అమెరికా దేశాలు అనేక విఫల ప్రయత్నాలు చేశాయి. మరి, ఇప్పుడే ఇజ్రాయెల్ ఎందుకు సరేనన్నట్లు? అమెరికా అధ్యక్ష పీఠాన్ని రేపు అధిరోహించబోతున్న డొనాల్డ్ ట్రంప్ తాను పదవీ ప్రమాణం చేయడానికి ముందే యుద్ధం పరిసమాప్తి కావాలని, లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అటు మిత్రదేశమైన ఇజ్రాయెల్‌ను, ఇటు ఉగ్రవాద సంస్థ హమాస్ ను హెచ్చరించిన నేపథ్యంలో నెతన్యాహూ దిగివచ్చినట్లు తెలుస్తోంది. సంకీర్ణ ప్రభుత్వాధినేతగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న నెతన్యాహూకు ట్రంప్ అధికారంలోకి వస్తే పదవీగండం తప్పదని గ్రహించి ఉండవచ్చు. ఈ ముందుచూపే నెతన్యాహూను కాల్పుల విరమణవైపు మొగ్గేలా చేసిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గాజాలో చేయవలసిన విధ్వంసమంతా చేసేశాక, 46 వేల మందికి పైగా అమాయకుల ప్రాణాలు హరించాక ఇప్పుడు ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు దిగిరావడంవల్ల గాజావాసులకు ఏం ఒరిగినట్లు? అని ప్రశ్నించుకుంటే ఏడాదిన్నరగా బాంబుదాడుల మధ్య బితుకుబితుకుమంటూ గడిపిన ప్రజలు కనీసం బయటకు వచ్చి శిథిలమైన తమ నివాసాలను చూసుకోవచ్చు. ప్రాణాలు కోల్పోయిన తమవారికోసం స్వేచ్ఛగా ఓ కన్నీటిబొట్టు విడవవచ్చు. అంతకుమించి, ఆకలిదప్పులతో అలమటించిపోతున్న తమ పిల్లలకు కాస్త తిండిపెట్టి కడుపు నింపవచ్చు. తాజాగా అమలు కానున్న కాల్పుల విరమణ ఒప్పందం వల్ల గాజాకు ప్రతి రోజూ ఇకపై 600 ట్రక్కుల ఆహార పదార్థాలు, ఇతరత్రా సాయం అందుతాయి. ఈ యుద్ధం కారణంగా 20 లక్షల మంది గాజావాసులు స్వస్థలాలను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఇప్పుడు వారంతా మళ్లీ స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇజ్రాయెల్ పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు దాడి జరిపి 1200 మంది ఇజ్రాయెలీలను బలిగొన్నారు. 250 మందిని బందీలుగా చేసుకున్నారు. దీంతో భగ్గుమన్న ఇజ్రాయెల్ సాగించిన ముప్పేట దాడి.. గాజావాసులకు తీరని దుఃఖాన్ని, జీవితాంతం వెంటాడే చేదు జ్ఞాపకాలనూ మిగిల్చింది. ఇప్పుడు వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అయినవాళ్లనూ, ఇల్లూవాకిళ్లనూ కోల్పోయి నడివీధిలో నిలబడిన గాజా ప్రజలను ఆదుకునేందుకు ప్రపంచదేశాలు ముందుకు రావలసిన సమయమిది. ఐక్యరాజ్యసమితితో చేతులు కలిపి, గాజా పునర్నిర్మాణానికి నడుం బిగించాలి. ఈ క్రమంలో గాజా పునర్నిర్మాణానికి 123 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించిన ఐరోపా సమాఖ్యను అభినందించాలి. ఇదే విధంగా అన్ని దేశాలూ మానవతాసాయాన్ని ప్రకటించి, గాజాను ఒడ్డున పడేసేందుకు తమ వంతు కృషి చేయాలి. మరో రెండు వారాల్లో శాశ్వత కాల్పుల విరమణ కోసం మొదలు కానున్న చర్చలు సఫలీకృతం కావాలన్నది శాంతికాముకుల, మానవతావాదుల ఆశ, ఆకాంక్ష. అది నెరవేరాలని ఆశిద్దాం.

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఆకాంక్ష

గ్రీన్‌లాండ్‌ను ఎంతకైనా కొనుగోలు చేస్తానని కాబోయే అధ్యక్షుడు ట్రంప్ పదేపదే హెచ్చరించడంతో డానిష్ రాజ్యాలు అప్రమత్తం కావడమే కాక, ఐక్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఆ దేశాలకు ఏర్పడింది. 57,000 మంది జనాభాతో ప్రపంచంలోనే అతి పెద్దదైన ద్వీపకలం గ్రీన్‌లాండ్. ఇది డెన్మార్క్ ప్రభుత్వ నియంత్రణలోని స్వయంపాలిత భూభాగం. అక్కడి పార్లమెంటే వాణిజ్య పన్నులు, ఇమ్మిగ్రేషన్ (వలస విధానం), గనులు, తదితర స్వదేశీ వ్యవహారాల నిర్వహణతోపాటు, మిలిటరీ విధానాలు, పర్యవేక్షణ వంటి విదేశీ వ్యవహారాలు నిర్వహిస్తుంది. 18వ శతాబ్దంలో ఆర్కిటిక్ ద్వీపం డేన్స్ వలస పాలకుల అధీనంలో ఉండేది. ఆ సమయంలో ఐరోపాతో సమన్వయం పాటించేది. భౌగోళికంగా ఉత్తర అమెరికా ఖండంలో ఇదో భాగం. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీ ముట్టడిలో డెన్మార్క్ ఉన్నప్పుడు అమెరికా స్వల్పంగా దీనిని ఆక్రమించి రక్షించింది.యుద్ధం తరువాత దీని ప్రాంతీయ భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను అమెరికా గుర్తించింది. ఈ గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ నుంచి కొనుగోలు చేయడానికి ప్రయత్నించగా, డెన్మార్క్ తిరస్కరించింది. అప్పటి నుంచి డానిష్ రాజ్యంలో ఒక భాగంగా కొనసాగుతున్న గ్రీన్‌లాండ్‌కు 1979లో హోమ్‌రూల్ కూడా మంజూరైంది. ఈ ద్వీపంపై అమెరికా విమాన స్థావరాన్ని నిర్వహిస్తున్నా ఈ ద్వీపంపై పూర్తి స్వాతంత్ర్యం సాధించాలన్న లక్షంతో డెన్మార్క్ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. గ్రీన్‌లాండ్‌లో వలసపాలకుల అవశేషాలను తొలగించడమే తదుపరి చర్యగా గ్రీన్‌లాండ్ ప్రధాని ముటెఎగెడే కొత్త సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా ప్రస్తావించారు. ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా తొలిసారి పాలించినప్పుడు గ్రీన్‌లాండ్ కొనుగోలు వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు రెండోసారి అధ్యక్షునిగా వచ్చాక గ్రీన్‌లాండ్ కొనుగోలు అంశం సీరియస్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. జాతీయ భద్రత, ప్రపంచం మొత్తం మీద స్వేచ్ఛ, తదితర ప్రయోజనాల దృష్ట్యా గ్రీన్‌లాండ్‌పై నియంత్రణ అధికారం తప్పనిసరిగా ఉండాలని అమెరికా ఆశిస్తున్నట్టు ట్రంప్ గత డిసెంబర్‌లో వెల్లడించారు. ఆ ప్రకటన తరువాత ట్రంప్ కుమారుడు, జూనియర్ ట్రంప్ ఒక ప్రైవేట్ వ్యక్తిగా గ్రీన్‌లాండ్‌ను సందర్శించారు. అయితే గ్రీన్‌లాండ్, డానిష్ ప్రధానులిద్దరూ ఈ బెదిరింపులను ఖాతరు చేయడం లేదు. ‘గ్రీన్‌లాండర్లదే గ్రీన్‌లాండ్’ అని స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో ట్రంప్ అస్పష్టంగా ఉంటున్నారు.గత వారం పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రీన్‌లాండ్ విషయంలో మిలిటరీ బలప్రయోగం కానీ, కొనుగోలు చేసి తమ దేశంలో చేర్చుకోడానికి కానీ తాము ప్రయత్నించబోమని పేర్కొన్నారు. గ్రీన్‌లాండ్ ద్వీపానికి ఒకవైపు అట్లాంటిక్, మరోవైపు ఆర్కిటిక్ జలాలు చుట్టుముట్టి ఉన్నాయి. వాతావరణ మార్పులకు, భూతాపానికి, ఆర్కిటిక్ సముద్రంలోని హిమానీ నదులు, మంచు ఫలకలు కరుగుతుంటాయి. ఫలితంగా నౌకారవాణాకు కొత్తమార్గాలు ఏర్పడుతుంటాయి.

## అమరావతికి రూ.27 వేల కోట్ల సహకారం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. అనంతరం అమిత్ షా మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణాన్ని గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. అమరావతికి హడ్కో ద్వారా రూ.27 వేల కోట్ల సహకారం అందిస్తున్నామని చెప్పారు. రైల్వే జోన్‌ను కూడా పట్టాలెక్కించామని, 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం నీరు పారుతుందని తెలిపారు. రూ.1600 కోట్లతో ఎయిమ్స్ ప్రారంభించామని.. విశాఖకు గ్రీన్, హైడ్రోజన్ రంగంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ప్రకృతి విపత్తులు వచ్చినపుడు ఎన్డీఆర్ఎఫ్ వస్తుంది.. వ్యక్తుల వలన వచ్చే విపత్తుల నుంచి కాపాడడం కోసం ఎన్డీఏ ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం క్యాంపస్‌లు రూ.160 కోట్లతో నిర్మించారు.

## పసుపు బోర్డు ప్రారంభానికి పిలవకపోవడం బాధాకరం

బోర్డు ప్రారంభ కార్యక్రమానికి మమ్మల్నీ పిలవకపోవడం చాలా బాధాకరమని ఆమె అన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు తీరును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. పసుపు బోర్డ్ పోరాటం ప్రారంభించిందే తామని.. ఎంపీ అరవింద్ వెకిలిమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే స్పైసెస్ బోర్డు ఏర్పాటైందని.. పసుపు రైతుల కోసం త్రిముఖ వ్యూహం ఉండాలన్నారు. పసుపు పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కవిత అన్నారు. కాగా, పసుపు రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డును ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## వెళ్లొస్తుండగా వ్యాన్ బోల్తా..

ఓ మూలమలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. 30 మందిని నార్నో ప్రభుత్వ దవాఖానలో చికిత్స అందించగా మరో పదిమందిని ఆదిలాబాద్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజినల్ రింగ్ రోడ్

**ఐదు ప్యాకేజీల్లో ఉత్తర భాగం పనులు**

**తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మాణం**

**ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనా రూ. 7,104.06 కోట్లు**

**మారనున్న గ్రామాల రూపు రేఖలు**

హైదరాబాద్ : తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్ నిలవనుంది. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా సగం తెలంగాణను చుట్టేసేలా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఉత్తర భాగం పనులను ఐదు ప్యాకేజీల్లో చేపట్టాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు టెండర్లను సైతం ఆహ్వానించింది. గ్రీన్‌ఫీల్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ ప్రాజెక్టును తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మించనుంది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు. ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనాను రూ. 7,104.06 కోట్లుగా కేంద్రం నిర్ణయించింది. ఉత్తరభాగంలో నిర్మించే రీజినల్ రింగు రోడ్డుకు 11 జాతీయ, రాష్ట్ర రహదారులు కనెక్ట్ కానున్నాయి. మహానగరం హైదరాబాద్‌తో పాటు నగర శివారులోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా తక్కువ సమయంలోనే నేరుగా చేరుకోవచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు దూరాభారం చాలా వరకు తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు. రీజినల్ రింగు రోడ్డుకు అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపారరంగం మరింత వృద్ధి చెందనుందని చెబుతున్నారు.మారనున్న గ్రామాల రూపు రేఖలు : ఇంటర్‌ఛేంజ్‌ల వద్ద వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా నిర్మించనున్నారు. భారత్‌మాల పరియోజన కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఏఐ ఈ రహదారిని నిర్మించనుంది. తెలంగాణ రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన ఎన్‌హెచ్ డివిజన్ సూచనలు, సలహాలు కూడా తీసుకుని ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రధానంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు నేషనల్ హైవేలు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. టోల్‌ప్లాజాలు, రెస్టరూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు. ప్రస్తుతం 4 లైన్ హైవేగా నిర్మిస్తున్నా.. భవిష్యత్తులో ఆరు, ఎనిమిది వరుసలుగా పెంచుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. హైదరాబాద్ మహానగరంలో ఫోర్త్ సిటీ ఇప్పుడు హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దనుంది. రాష్ట్రంలోని తొలి నెట్ జీరో సిటీ ఇదే కానుండడం గమనార్హం. నాలుగో నగరానికి హైదరాబాద్ నుంచి సులభంగా చేరుకునేందుకు ఎయిర్‌పోర్ట్ నుంచి ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ నుంచి ఫోర్త్ సిటీ ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతాలైన బేగరికంచె, మీర్‌ఖాన్‌పేట్, ముచ్చెర్ల వరకు 330 అడుగుల వెడల్పుతో దారులు వేయనున్నారు. రావిర్యాల ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్ పేట, ముచ్చర్ల, ఆమన్‌నగర్ మండలం ఆకుతోటపల్లె వద్ద ఆర్‌ఆర్‌ఆర్ కలుపుతో 40 కిలోమీటర్లు ఇందులో ఉంది. అలాగే రాజేంద్రనగర్ నుంచి ఫోర్త్ సిటీ వరకు మెట్రో మార్గాన్ని పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

## - రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలి

## - అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు - కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు







**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు ఆదివారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో చేపట్టారు. అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు పోలీస్ అధికారులతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. ఎల్లప్పుడు విధి నిర్వహణలో పోలీసులు ఉంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేవి నూతన ఉత్సాహంతోపాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడూ పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని, ఈ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్‌కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ పోటీలలో రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, టగ్ ఆఫ్ వార్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్, అథెలిటిక్స్ క్రీడలలో సెలక్షన్స్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్ తదితరులున్నారు.

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలు తిప్పికొట్టాలి..

## - గునిగంటి రాజన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19(ది క్రైమ్ న్యూస్):** సిపిఎం పార్టీ రూరల్ మండల కమిటీ సమావేశం చేపూరి గణేష్ అధ్యక్షతన ఆదివారం పెరుమళ్ళ జగన్నాథం భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతో హిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తుందని వాటిని తిప్పి కొట్టాలని రాజన్న అన్నారు. కేంద్రులు మోడీ సర్కార్ నూతన ఆర్థిక నయ ఊదరవాదం విధానాలను విస్తృతంగా అమలు చేస్తుందని కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ ఆదానిలకు తొత్తులుగా మారిందని అన్నారు. ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల బతుకులు దుర్భరస్థితిలోకి నెట్టేస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతుందని ఆరోపించారు. తెలంగాణలో ప్రజల మధ్య మత విభేదాలు పెంచుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు. ఆర్థిక విధానాలను బిజెపి కాంగ్రెస్ పార్టీలకు తేడా లేదని అన్నారు. ఈ నెల 25 నుండి 28వ తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సిపిఎం నాలుగు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్, నాగెల్లి సురేష్, చంద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - ఆత్మీయ సమ్మేళనాలతో బలపడుతున్న అనుబంధాలు - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్, జనవరి 19( ది క్రైమ్ న్యూస్):** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధాలు మరింత బలపడతాయని పరిచయాలు పెరుగుతాయని తద్వారా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1981 - 82 బ్యాచ్ చెందిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని బొంతగుంటపల్లిలోని విజయ ఏసి గార్డెన్లో నిర్వహించారు., ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందని ఇంత మందిని కలుసుకోవడం ఒక మధుర అనుభూతి అంటూ ఆయన అన్నారు. తాను కూడా ఇదే మిత్ర బృందానికి చెందిన వాడిని కావడం, తన పదవ తరగతి పూర్వ మిత్రులతో ఉన్న అనుబంధాన్ని, గతంలో చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.. పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకోవడం వారి తీపి జ్ఞాపకాలను గతంలో పంచుకున్న ప్రేమలు ఆప్యాయతలను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఇంతమందిని ఒకే చోటకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన ఆహ్వాన కమిటీ ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి ,రాజమల్లు, పారుపల్లి వెంకట ఉమాపతి, వాసుదేవ రెడ్డి, అమీర్ శెట్టి తిరుపతి, సి తిరుపతి, బిరుదు సంజీవ్ తదితరులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమావేశానికి తమకు విద్యా చదువులు నేర్పించిన గురువులను ఆహ్వానించి వారిని కూడా ఘనంగా సన్మానించారు.. ఆహ్వాన కమిటీ ప్రతినిధులను హాజరైన సభ్యులను మెమెంటోళ్లు శాలువాలతో సన్మానించారు. మీ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సమత కృష్ణ తదితరులు పాటు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అమ్మిరి శెట్టి మధుమతి శ్రీదేవి రాధాకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, నర్సింగరావు సాదుల సుగుణాకర్, నల్ల రవీందర్ ఆది హరి, పూసాల మనోహర్ కొలిపాక సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ముత్తారం.జనవరి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1997-98లో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన వారందరూ సుమారు 50 మందికి పైగా స్నేహితులంతా పాఠశాలకు చేరుకొని వారి గతజ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా గురువులతో ఆనందంగా గడిపారు. గురువులకు పూలమాలలు, శాలువాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు హనుమంతు, వెంకటేశ్వర్లు, ఆశాలు, శ్రీనివాస్, మండల విద్యాధికారి ఇరుగురాల ఓదెలు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు..

## - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19(ది క్రైమ్ న్యూస్):** జనవరి 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సంబంధించి ఇంటింటి సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున సోమవారం (ఈ నెల 20న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం






**భూపాలపల్లి,జనవరి -19, ది క్రైమ్ న్యూస్:** కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని మాజి సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనగంటి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 122 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. సుమారు 78 మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పటేల్ ఐ కేర్ బృందాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతి రెడ్డి, కోడిపెల్లి రాము, జిల్లెల సాగర్, పొనగంటి రవితేజ, మోతి నారాయణ, కోడిపెల్లి సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి లో గల పెద్దపల్లి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్యార్మీ షరీఫ్ (జెండా పండుగ)వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బారి, ప్రధాన కార్యదర్శి సోమిషెట్టి తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ అజయ్ ,జాయింట్ సెక్రటరీ ఎండీ జహంగీర్ , క్యాషియర్ ఎండీ అఫ్జల్ , తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు సంఘ లారీ యమానులు పెద్ద ఎత్తున పాల్గొని లారీ యాజమానుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

# సంపాదకీయం

## తొంగిచూస్తున్న పరాయి పాలన

దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ అయిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. సామాన్య జనాల జీవనస్థాయి రోజురోజుకు తగ్గిపోతూ, కేంద్ర పాలకుల ఆత్మీయులు నిమిష నిమిషానికి ఆర్థికంగా ఎదుగుతూ ఉండటం ఏమి సూచిస్తుంది? మెక్సికో లాంటి దేశాలలో జరుగుతున్నట్టు చివరికి సామాన్య ప్రజలు షాపుల మీద పడి దోచుకునే రోజు రాదా? ప్రజలంతా రెండు విషయాలు ఆలోచించాలి. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య సోయి లేని ఈ పరిపాలన గురించి ప్రజలు ఏం చేయాలో నిర్ణయించుకునే సమయం వచ్చింది. ఇప్పుడు దేశంలో అధికారంలో ఉన్న జాతీయపార్టీలు ఏం చేస్తున్నాయో, ఇదివరకు ఏం చేశాయో అర్థం చేసుకోవాలి. పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలి. ఏ రాష్ట్ర చరిత్ర చూసినా, స్వాతంత్ర్యానంతరం ఈ 77 ఏండ్లలో తమ రాష్ట్రాన్ని పాలించిన పార్టీల్లో ఏది బాగుందో విశ్లేషించుకోవాలి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి జరిగిందా, ప్రాంతీయ పార్టీల పాలన బాగుందా పోల్చి లెక్కచూడాలి. ప్రతి రాష్ట్రంలోనూ అతికొద్ది కాలం పాలించినా, ప్రాంతీయ పార్టీల పాలనలోనే రాష్ట్రాల అభివృద్ధి జరిగిందని గ్రహించాలి. అవినీతి కాంగ్రెస్ పార్టీ, సంపన్నుల పక్షపాతి బీజేపీ పార్టీ కంటే కేసీఆర్, నితీశ్ కుమార్, నవీన్ పట్నాయక్, కేజ్రీవాల్ వంటి వారి పాలన బాగుందనే మాట నిర్వివాదాంశం. ప్రాంతీయ పార్టీ అధికారంలో ఉంటే మణిపూర్ మారణహోమం లాంటివి జరిగేవా? అంతేకాకుండా కేవలం ప్రాంతీయ పార్టీయే అని కాదు, వారికి ప్రాంతం మీద ప్రేమ ఉంటుంది. మన రాష్ట్ర ఉదాహరణే తీసుకుందాం. 1948 నుండీ పోలీసు యాక్షన్‌తో జరిగిన అన్యాయాలు, అత్యాచారాలలోంచి తేరుకొని 1952లో తెలంగాణ ప్రాంతీయుని ఆధ్వర్యంలో ఊపిరిపీల్చుకుంటుంటే, 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ముసుగులో ఆంధ్ర ప్రాంతాన్ని తెలంగాణలో కలిపారు జవహర్‌లా నెహ్రూ. అటువంటి పరిస్థితిలో ఏం జరుగుతుందో అదే జరిగింది. జాతీయ పార్టీ కాంగ్రెస్ పాలనతో ప్రాంతీయ రాజకీయ నాయకులు మరుగుజ్జులైపోయారు. వలస రాజకీయ నాయకులు యథేచ్ఛగా తెలంగాణ సంపద దోచుకున్నారు. కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం హయాంలో దోపిడీ ఇంకా ఎక్కువైంది. ఎందుకంటే ఇది ప్రాంతీయ పార్టీ అయినా పరాయి ప్రాంత రాజకీయ నాయకులు పెత్తనం చేశారు. ఇక జాతీయ పార్టీ కాంగ్రెస్ అబద్ధాలకు, మాట ఇచ్చి తప్పటానికి తెలంగాణ ప్రాంతం ఎన్నిసార్లు మోసపోయిందో లెక్కలేదు. తెలంగాణ నిజమైన ప్రగతి 2014లో ప్రాంతాన్ని ప్రేమించే నాయకుడి పార్టీ అయిన బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే మొదలైంది. దేశంలో 7 దశాబ్దాలలో జరగనంత అభివృద్ధి పదేండ్లలో చూశారు రాష్ట్ర ప్రజలు. వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం, విద్యారంగం, సాంఘిక సంక్షేమం, సాంస్కృతిక రంగం- అన్నింటిలోనూ దూసుకుపోయి, అత్యధిక తలసరి ఆదాయం సాధించి దేశానికే ఒక ప్రాంతీయ పార్టీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఎంత పెరిగే అవకాశం ఉందో నిరూపించింది తెలంగాణ రాష్ట్రం తన సొంత పార్టీ ఆధ్వర్యంలో. కాలమహిమో, ఈవీఎం మహిమో తెలియదు కానీ, తెలంగాణకు మళ్లీ గ్రహణం పట్టింది. ఓటుకు నోటు కేసు నిందితుడు, పొరుగు రాష్ట్ర రాజకీయ నాయకుల అభిమానులు రాష్ట్రానికి పాలకులయ్యారు. నిజానికి కేంద్రీయ పార్టీ అయిన బీజేపీకి అధికార దాహం, కాంగ్రెస్‌కు ధన దాహం తప్ప, తెలంగాణ మీద ఆ పార్టీలలో ఉన్న ప్రాంతీయ నాయకులకు ఇసుమంత ప్రేమ కూడా లేదని మళ్లీ రుజువైంది. రాష్ట్రం మళ్లీ దోపిడీకి గురవుతున్నది. కాంగ్రెస్ హై కమాండ్‌కు నిధులు, పక్క రాష్ట్రానికి నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఇక నియామకాల సంగతి సరేసరి. రాష్ట్రం అధోగతి పాలవుతుంటే కొత్త పరిశ్రమల సంగతి దేవుడెరుగు, ఉన్న రియల్ ఎస్టేట్ ప్రిస్టేజ్ కూడా కుప్పకూలింది. ఇక ఈ వలసవాద రాజకీయ నాయకుల దర్శకత్వంలో సాగుతున్న రాష్ట్ర పాలన ప్రజలు ఎన్నాళ్లు భరించగలరు? ఈ మధ్య చంద్రబాబు చేసిన ఒక వ్యాఖ్య వింటే నవ్వే కాదు, జాలి కూడా కలిగింది. 1834లో మొట్టమొదటి ఇంగ్లీషు మీడియం స్కూల్ మొదలైన తెలంగాణలో, విద్య అసలు లేదనీ, తానే పాఠశాలలు స్థాపించాననీ చంద్రబాబు చెప్పిన అబద్ధాలు ఎన్నో విన్నాం. ఇక 2014 నుంచీ 2023 దాకా జరిగిన ఆర్థికాభివృద్ధి తన 2020 విజన్ వల్ల వచ్చిందేనని 2004 నుంచీ అధికారంలో లేని చంద్రబాబు డప్పు కొట్టుకోవడం హాస్యాస్పదంగా లేదూ? అంతేకాదు, 2014 నుంచీ 2019 దాక ఆయన కలల రాజధాని ఎంత నిర్మించగలిగాడో కండ్లారా చూశాం. తెలంగాణకు ఆంధ్ర రాజకీయ నాయకుల అభిమానుల పాలన అవసరమా? నిజానికి కేంద్రీయ పార్టీ అయిన బీజేపీకి అధికార దాహం, కాంగ్రెస్‌కు ధన దాహం తప్ప, తెలంగాణ మీద ఆ పార్టీలలో ఉన్న ప్రాంతీయ నాయకులకు ఇసుమంత ప్రేమ కూడా లేదని మళ్లీ రుజువైంది. రాష్ట్రం మళ్లీ దోపిడీకి గురవుతున్నది. కాంగ్రెస్ హై కమాండ్‌కు నిధులు, పక్క రాష్ట్రానికి నీళ్లు ప్రవహిస్తున్నాయి.

# ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం



### సాగు చేసే రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం

### రైతుల్లో క్రమంగా పెరుగుతోన్న ఆసక్తి

హైదరాబాద్ : రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం,నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్దం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. సబ్సిడీపై వారికి డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు జైపూర్ వద్ద ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కోసం తిప్పలు కూడా తప్పనున్నాయి. ఇక సాగు విషయానికి వస్తే ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని, నామమాత్రపు ఎరువులు వాడితే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.

# సాగు విధానాలపై జాతీయ చర్చ అవసరం



### ధాన్యం ఎగుమతులపై ఆంక్షలతో దక్కని ఫలితం

### పదేళ్లలో ఫలితం చూపని పథకాలు

న్యూఢిల్లీ : మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో దేశీయంగానూ బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఇవన్నీ వైఫల్యాలుగానే చూడాలి. కార్పొరేట్ సంస్థలు తీసుకున్న వేల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేస్తుంది కానీ.. రైతు రుణాలను మాఫీ చేయదు. అంబానీ, అదానీలకు దేశ సంపదను దోచిపెడు తున్నది. అలాగే ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతోంది. ఇది కర్షకుల ప్రభుత్వం అంటూనే కార్పొరేట్లకు దోచిపెట్టే ప్రయత్నాల్లో ఉంది. లాభాలు వచ్చే ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్నారు. ఎందుకు అమ్ముతున్నారో చెప్పడం లేదు. రైతులంటే బీజేపీ ప్రభుత్వానికి లెక్కలేదని విమర్శలు వస్తున్నా పట్టించుకోవడం లేదు. కార్మికుల సమ్మెలను ,రైతుల ఆందోళనలను పట్టించుకుని వారితో మాట్లాడడంలేదు. రైతుల్లో ఉన్న వ్యతిరేకతను ఆధారంగా చేసుకుని రాజకీయంగా వాడుకోవాలని విపక్షాలు చూస్తున్నాయి. నిజానికి రైతుల పక్షాన పోరాడితే మంచిదే. దేశంలో ప్రస్తుతం ఒక రాజకీయ ప్రత్యామ్నాయ అవసరం. బీజేపీ, కాంగ్రెస్ వంటివాటితో దేశానికి ప్రయోజనం లేదని తేలిపో యింది. బీజేపీ రాజకీయ లబ్దిపొందే ప్రయత్నాల్లో మాత్రమే ఉంది. అన్ని రాష్ట్రాల్లో పాగా వేయడం ఎలా అన్న ప్రణాళికతో ముందుకు పోతున్నది. కాంగ్రెస్ సొంత సమస్యలతోనే సతమతం అవుతున్నది. ఈ నేపథ్యంలో రైతులను సంఘటితం చేయడం ద్వారా బిజెపికి ప్రయత్నామ్నాయంగా వారిని ఉద్యమ క్షేత్రాలుగా మలచాలి. రైతులు కేంద్రంగా ఒక ప్రత్నామ్నాయ వేదిక ఉండాలి. నిజానికి దేశంలోని రైతు సమస్యలను పరిష్కరించడం పాలకులకు పెద్దపని కాదు. దీంతో ఆర్థికంగా దేశం బలపడుతుంది. అలాగే ఉపాధి,ఉద్యోగ రంగాలు బలపడుతాయి. వ్యవసాయ అనుబంధరంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.దిగుమతులను తగ్గుంచుకునే వీలుంటుంది. పప్పులు, నూనెలు అదేపనిగా దిగుమతి చేసుకునే అవసరం రాదు. కానీ కాంగ్రెస్ కావచ్చు, ప్రస్తుత బిజెపి కావచ్చ ఈ తరహా ఆలోచనలుచేయలేదు. వ్యవసాయం చేయని వారికి కూడా రైతుబంధు అందడం వల్ల లక్ష్యం దెబ్బతింది. తెలంగాణలో అందరికీ 24 గంటలపాటు విద్యుత్తు ఉచితంగా ఇస్తున్నారు. అయినా ఫలితం కానరావడం లేదు.

# స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి..


### నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం

రాంచీ: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన తర్వాత జార?ండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. (%ఝఅశ్రీ ఎశీఅఅవష్‌ఱఅఱ్‌ఎ%) ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార?ండ్ రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత ఏడాది ఆగస్ట్‌లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



# నంద పట్టికి గోవింద పట్టం

గోవర్ధన లీలలో బాలకృష్ణుడు దరిద్ర నారాయణ- దీనజన సేవ, ఆర్తులను ఆదుకోవడమే పరమ ధర్మంగా ప్రకటించాడు. 'గో' అనగా ఆవు. గోవర్ధన మనగా గో సంరక్షణ, సంవర్ధనం. 'గో' అంటే భూమి. కృష్ణుడు అసురులను సంహరించి, అవనీభారం తొలగించి, ధరణిని ఉద్ధరించాడు. 'గో' శబ్దానికి వేదమని కూడా అర్థం. పరమాత్మ కనుమరుగవుతున్న వేద- సనాతన ధర్మాన్ని మనునట్లుగ ఉజ్జీవింప జేశాడు.'గో' అని ఇంద్రియానికి కూడా పేరు. అధోముఖంగా- యథా ప్రకారంగా ప్రపంచ పరంగా- విషయాల పట్ల ప్రవహించే ఇంద్రియ ధారను తన- పరమాత్మ వైపు మళ్లునట్లు చేశాడు గోవిందుడు. ఇదే గోవర్ధన లీలా పరమార్థం! ఇంద్రదేవత పూజకన్న భాగవతేంద్రుని- భక్తవరుని పూజయే మిన్న అని ఈ గోవర్ధన లీలలో కన్నయ్య నిర్ణయం! శ్రీగిరిరాజైన గోవర్ధనుడు హరిదాసవర్యుడు- భక్తులలో శ్రేష్ఠుడు. భగవంతునికి చాల ఇష్టుడు. భగవల్లీలలో జడ- చేతన భేదం- తేడా పొడసూపదు. భగవత్పూజ లేక భాగవత పూజ- భక్తి సిద్ధాంత రీత్యా నిండైన ఈ రెండు విధాల పూజకే చెల్లుబాటు. సురపతి ఇంద్రుని మతిలో అసుర భావం- అహంకారం ముసురుకొంది. తన ఇష్టానికి- ఇష్టి (యాగాని)కి నష్టం వాటిల్లిందని రుష్టుడై, కోపావిష్టుడై దుష్టభావంతో అతడు అమాయక ప్రజలకు, పశువులకు నష్టం కలిగించాలని ఉపలవృష్టి- రాళ్లవాన కురిపించాడు. 'నక్రోధో న చ మాత్సర్యం..' కాని, భగవంతుని యందు, భక్తుని యందు రోషావేశాలు ఎప్పుడూ ఉండవు. ఇంద్రుడు గోజాతిని నశింప జేయ పూనగా ఉపేంద్రుడు కృష్ణచంద్రుడు 'గోవర్ధనుడు' దానిని రక్షించి వృద్ధి పరచాడు. అదృష్ట- పరోక్షమైన ఇంద్రుని కాక, దృష్ట- ప్రత్యక్షమైన దైవాన్ని పూజింప చేసి, పుణ్యాన్ని అందరికీ పంచిపెట్టాడు. శుకముని అవనీపతితో- పరీక్షిత్ భూజానీ! గోవర్ధన గిరిని గొడుగుగా పైకెత్తి పట్టిన గోపాల శిరోమణి, గోప గోపీ రమణలను కని భయపడవద్దని ఊరడిస్తూ ఇలాగని పలికాడు.. గోప వనితలారా! కలత పడకండి. గోపకులారా! కొందలమందక- కలవరపడక మీమీ పసుల మందలతో వచ్చి మీకు నచ్చిన చోట ఈ కొండ క్రింద నిలవండి.



ఆధ్యాత్మికం

# దేశ ప్రజలందరి సమానత్వం కోసమే భారత రాజ్యాంగం

## • 75 సంవత్సరాలు గడుస్తున్న పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు కాలేదు

## • మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** దేశ ప్రజలందరి సమానత్వం కోసమే నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని రామగుండం మాజీ శాసనసభ్యులు టిఎస్ఆర్టిసి మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు, భారత రాజ్యాంగం ఆమోదం పొంది75 సంవత్సరాలు పూర్తవుతున్న దేశ ప్రజలందరికీ పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఫలాలు అందలేదని రాజ్యాంగం అమలు కాలేదని ఆయన ఆవేదన చెందారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం, మాట్లాడారు, ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో శ్రమించారని వారి యొక్క కృషి ఫలితమే ఈరోజు భారతదేశంలో అన్ని వర్గాలకు హక్కులు కల్పించబడ్డాయి అన్నారు, దళిత అనగారిన వర్గాలు ఆర్థికంగా సమానత్వంగా ఎదిగేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు, రాజ్యాంగం అమలు కోసం కృషి చేయాలి అన్నారు, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ మాట్లాడారు దేశంలోని దళితులకు రక్షణగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉందన్నారు అన్ని రంగాల్లో ఎదిగేందుకు దళిత అనగారిన వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ల నేతృత్వంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధ్యప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరిని, కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులు, పులి మోహన్, గొర్రె రమేష్, సింగరేణి ఏజీఎం, మహేష్, మొలుగూరి వీరయ్య, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కొంకటి లక్ష్మణ్ మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, కందుకూరి రాజారత్నం, ఎం ఏ కరీం, శనిగరపు చంద్రశేఖర్ పలువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సలహాదారులు పులిమోహన్, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి, మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు,ప్రముఖ కార్మిక నాయకుడు మొలుగూరి వీరయ్య, మాజీ కార్పొరేటర్ ములుకుంట్ల కృష్ణస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోకన్వీనర్ గొర్రె నర్సింగరావు, జిల్లా కో కన్వీనర్లు గద్దల శశిభూషణ్,పోగుల రంగయ్య, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి దొమ్మటి శేఖర్,, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ, కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, ఇనుముల రాజమౌళి, రామగుండం మండల సీనియర్ నాయకులు, ఉప్పులేటి పవన్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు పెరిక రవి, డాక్టర్ కొండ్ర దాస్, కలువల మహేందర్ ఆసర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సోమవారం సత్యనారాయణకు, కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ కు, ఘన సన్మానం పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ ను, 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ ను శాలువతో నిర్వహణ కమిటీ సభ్యులు, ఘనంగా సన్మానించారు

# అల్విన్ కాలనీ డివిజన్‌లో బిజెపి జెండా ఎగరేయ్యడం తథ్యం

## - బిజెపి రాష్ట్ర నాయకుడు రవీందర్ రావు, డా.నరేష్




**కూకట్ పల్లి జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో ఎలాంటి ఎన్నికలు వచ్చినా బిజెపి విజయఢంకా మోగించడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, డాక్టర్ నరేష్ లు అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఆల్విన్ కాలనీ డివిజన్ లో బిజెపి జెండా ఎగరేయడం తధ్యమన్నారు. ఆదివారం అల్విన్ కాలనీ డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఎత్తరి రమేష్ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పటేల్ కుంట పార్క్ ఎదురుగా ఉన్న బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, డా.నరేష్, నరేందర్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కేశవరావు, మణిభూషణ్, ప్రవంతి, నర్సింగ్ యాదవ్ లు పాల్గొని రమేష్ ను శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలపారు. కార్యక్రమంలో దుర్గ ప్రసాద్, శ్రీహరి యాదవ్, అరుణ్, నవీన్ గౌడ్, వంశీ రెడ్డి, నర్సింగ్, లలిత రెడ్డి, సురేష్, చాంద్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ వ్యవస్థను అమలు చేయాలి

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్ట్ సంఘాల విజ్ఞప్తి



**జమ్మికుంట జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** మీడియా రంగంలో పనిచేసిన రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని అనేక జర్నలిస్ట్ సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యుజె) జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందయ్య, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గోయ్ ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో కలిసి వినతిపత్రం సమర్పించారు. మీడియా రంగం నుండి పదవీ విరమణ చేసి, వృద్ధాప్యంలో ఎటువంటి సౌకర్యాలు లేదా ఇబ్బందులు లేని జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఏకరీతి జాతీయ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలనే డిమాండ్ వస్తున్నదని ఆయన అన్నారు. అదేవిధంగా, జర్నలిస్టుల రైల్వే పాస్‌లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు వంటి కేంద్ర ప్రభుత్వం కింద పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలను వారు ప్రస్తావించారు మరియు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదేవిధంగా, హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును వారు గమనించి, కోర్టు తీర్పు జర్నలిస్టులకు అన్యాయం చేస్తుందని అన్నారు. సుప్రీంకోర్టు జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోల్చడం బాధాకరం అని, కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి కోర్టు తీర్పు నిబంధనల నుండి జర్నలిస్టులను మినహాయించి, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు అంశంపై కేంద్ర సమాచార, ప్రసార మంత్రితో చర్చించడం ద్వారా మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, పెన్షన్ పథకం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, హౌసింగ్ సొసైటీలపై సుప్రీంకోర్టు తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, తాను కేంద్ర న్యాయ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# నేటి నుండి ఆర్టిజన్స్ రిలే నిరాహారదీక్షలు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 20 నుండి 24 వరకు పెద్దపల్లి టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం ఆవరంలో రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నట్లు టివిఏసి జెఏసి జిల్లా చైర్మన్ మల్లోరి కిషన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, ఎం.ఎల్లయ్య, కో కన్వీనర్ కాంపెల్లి రఘు, జడల సత్యం, కోశాధికారి దేవేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టీజన్లను వెంటనే కన్వర్షన్ చేయాలని ఆతరువాత జెఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. విద్యార్హతలను బట్టి ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలకు జిల్లా నుండి ఆర్టిజన్ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రిలే దీక్షలకు జిల్లాలోని విద్యుత్ అధిక్రారుల, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాలని కోరారు.

# నేడు దేవరయాంజాల్ దేవస్థానం నూతన చైర్మన్‌గా..

## - పెండం లక్ష్మినారాయణ ప్రమాణస్వీకారం

## - విజయవంతం చేయాలని కోరిన లక్ష్మినారాయణ (నాని)



**శామీర్‌పేట, జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా పెండం లక్ష్మినారాయణ ప్రమాణస్వీకారం చేయనున్నారు. శామీర్‌పేట మండలం దేవరయాంజాల్ గ్రామంలోని అతి పురాతన, కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై వెలిసిన చతుర్భుజ రామచంద్ర మూర్తి ఆలయ నూతన కమిటీ సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. గ్రామస్తులు, నాయకులు, సన్నిహితులు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని నాని కోరారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ గా పెండం లక్ష్మినారాయణ (నాని), సభ్యులుగా ఎల్లంకి భారతి, నానిగళ్ళ హరి గోపాల్, వలందాస్ మురళి గౌడ్, గుడిసేని హరికృష్ణ, భీమిడి నీలం సంజీవరెడ్డి, తూముకుంట జగదీష్, ఎక్స్-అఫీషియో మెంబర్ గా ఆలయ ప్రధాన అర్చకులు కందల సీతారామ చారి ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** స్థానిక పరశురామ్ నగర్‌లో నివాసముంటున్న దాసరి నర్సయ్య ఇటీవల  అనారోగ్యంతో కన్నుమూయగా తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి కుటుంబానికి పి ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆదివారం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెంద్రు డిలైట్, ఉపాధ్యక్షులు పెంద్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్ కుమార్, కోశాధికారి పెంద్రు జీవన్, స్వచ్ఛంద కార్యకర్తలు సుజాత, రాజమణి, ప్రసన్న, సుమంత్, రమేష్, శ్యామ్, మోజేస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 80 నాటు కోళ్లు మృతి





**మహాదేవపూర్. జనవరి -19 (ది క్రైమ్ న్యూస్):** కాళేశ్వరం గ్రామానికి చెందిన బందెల వెంకటేష్ ( బన్నీ ) గత కొన్ని రోజులుగా నాటు కోళ్ల పెంపకం చేస్తున్నారు. శనివారం సాయంత్రం 3 కుక్కలు ఫారం లోకి వెల్లి 80 నాటు కోళ్లను కొరికి చంపాయి. ఒక్కో కోడి 1.5 వరకు ఉంటాయని, సుమారు 40 వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

# సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేత...



**జమ్మికుంట జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట నుండి బిజిగిరి షరీఫ్  రైల్వే స్టేషన్‌ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్: 23ఈ, లో అత్యవసర మరమ్మతుల కారణంగా సైదాబాద్ నుండి శాయంపేట గ్రామాల మధ్య కలిపే రహదారిపై గేట్, తేదీ 20.01.2025 నుండి 24.01.2025 వరకు మూసి వేయబడుతుందని, ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారి, ఎస్ ఎస్ ఈ నార్త్ పి వే కాజీపేట వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు.. - కులగణన సర్వేతో ప్రతి ఒక్కరికి లబ్ధి..
- 10 ఏండ్ల పాలనలో బి.ఆర్.ఎస్ ఒక్క కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు..
- 12 లక్షల 7 వేల 558 దరఖాస్తుల పెండింగ్ గత బి ఆర్ ఎస్ పార్టీ నిర్వాహకమే..
- రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ
- సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, జనవరి 19( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పత్రికా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు, తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రాస్తారోకోలు ధర్నాలు చేస్తుందో తెలియడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు రైతులకు భరోసా, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గగ్గోలు పెడుతుందా అర్థం కావడంలేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. 29 రాష్ట్రాలలో రైతు కూలీలకు నెలకు ?1000 ఇచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవని దేశవ్యాప్తంగా అది ఒక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డు రాలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే అతి త్వరలో రేషన్ కార్డు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని తమ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందించడమే లక్ష్యమన్నారు. అ ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన నాయక్ దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్,చీకట్ల మొండయ్య, కల్లేపల్లి జానీ,పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్, తిరుపతి, మేకల పోచం, దున్నపోతుల రాజయ్య, ప్రేమ్ చందర్ రావు, రఫీక్, నల్లవెల్లి ప్రభాకర్, గుండా మురళి, గాదాసు రవీందర్, కుమార్ కిషోర్, ఈర్ల శేఖర్, లక్ష్మణ్, శోభ ల తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండాలి
- వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణి కుంట్ల శ్రీనివాస్




**జమ్మికుంట జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్ గవర్నర్ ఇల్లందుల కిషన్ హాజరయ్యారు. అనంతరం వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అయితు రమేష్ ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్ కోశాధికారిగా రేణిగుంట రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన కమిటీ గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వాసవి క్ల బ్ సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట్ల రాజు తోపాటు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందే ప్రవీణ్ జాంసాని రమేష్ రావికంటి నీలకంఠం రావికంటి మధుబాబు జిల్లా చైర్మన్ గుండా కేదారి జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ తోపాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరగాయ నూనెను ఎప్పుడైనా ఇలా ట్రై చేశారా..

**ప్రయోజనాలు చూస్తే షాక్ అవుతారు..**



వేసవి కాలం వచ్చిందంటే చాలు మన ఇండల్లో పెద్దవారు ఎప్పుడెప్పుడు ఊరగాయ పెట్టాలా అని తెగ తొందరపడుతుంటారు. అటువంటి ఊరగాయ పెట్టడానికి కావలసిన పదార్థాలు సేకరించుకొని ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం దానికే కేటాయిస్తుంటారు. సరే ఊరాగయ తయ్యారు చేయడం పుర్తి అయింది అనుకుందాం. ఒక్కోసారి ఈ ఊరగాయలో నూనె ఎక్కువ అవుతూ ఉండటంతో కొంతమంది తిరిగి వాడిన నూనెను ఉపయోగించడం ఇష్టంలేకనో, తెలియకనో వ్యర్థపదార్థం అనుకోని దానిని పడేస్తుంటారు. అలా పడేసే నూనెవల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే షాక్ అవుతారు. సన్ బర్న్.. ఎక్కువగా బయట ఎండలో తిరిగేవారు, సన్ లైట్?లో పనిచేసేవారు ఎంత సన్?స్క్రీన్ లోషన్స్ వాడినా కూడా సన్ బర్న్ సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఒక కాటన్ బాల్ తీసుకుని అందులో ఈ ఊరగాయ నూనెను అద్ది సన్ బర్న్ అయిన చోట లేపనంగా పూస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇలా తరచూ చేయడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కీళ్ల నొప్పులు.. చాలా మంది వ్యాయమం చేసివచ్చిన తరువాత ఒక గ్లాసులో వెనిగర్?, తెనె, ఊరగాయ నూనె కలిపి సేవించడం వల్ల కండరాలలో నొప్పి, జాయింట్ పెయిన్స్, తిమ్మిరి సమస్యలకు ఇట్టే చెక్ పెట్టవచ్చు. గుండెల్లో మంట.. రోజు రాత్రి భోజనానికి ముందు ఒక స్పూన్ ఈ ఊరగాయ నూనెను తీసుకోవడం వల్ల గుండెల్లో మంటను, యాసిడ్ రిఫ్లెక్ట్?ను నిరోధించవచ్చు. బరువు తగ్గడం.. ఒక గ్లాస్‌లో ఊరగాయ నూనెతొ వెనిగర్?ను కలిపి మార్నింగ్ డ్రింక్?లా తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి బరువు తగ్గడంలో దోహదపడుతుంది. గొంతు నొప్పి.. మీరు గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలను అనుభవిస్తున్నప్పుడు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనెను తీసుకోవాడం ద్వారా రసంలోని ఆమ్లాలు కాఫ్ సిరప్?లాగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు.. డయాబెటిస్ ఉన్నవారు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె రాత్రి భోజనానికి ముందు తీసుకోవాడం ద్వారా మీ బ్లడ్ షుగర్ సరైన స్థాయిలో నియంత్రింపజేయవచ్చు. హ్యాంగోవర్.. మద్యం తగిన తరువాత హ్యాంగోవర్ నుంచి విముక్తి కోసం ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె సేవించాలి. ఇలా చేయడం వల్ల ఆ జ్యూస్‌లో ఉండే సోడియం పొటాషియం ఖనిజాలు చురుగ్గా పనిచేసి డీహైడ్రేట్ కు గురికాకుండా సహాయపడుతుంది.

## డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.

## తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది.ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి.శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది.హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.

# భారతరత్న బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళులు

**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాణ కర్త, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అబేద్కర్ కు ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ నాయకులు నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు సీహెచ్.దుర్గాప్రసాద్, ఎం.రవికుమార్ మాట్లాడుతూ..
ఆమోదం పొందిన రాజ్యాంగం 75 సంవత్సరాలు గడిచినా రాజ్యాంగం భారత దేశంలో పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. దేశ ప్రజలందరికి సమానత్వం కోసమే నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని అన్నారు. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో శ్రమించారని వారి కృషి ఫలితమే నేడు భారతదేశంలో అన్ని వర్గాలకు హక్కులు కల్పించ బడినాయన్నారు. ఈ సందర్భంగా



దుర్గాప్రసాద్, రవికుమార్ లను శాలువాలు కప్పి సన్మానించారు. అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ల ఆదేశాలమేరకు నేతృత్వంలో, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో- కన్వీనర్ బి.శంకర్ అధ్యక్షతన జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో సింగరేణి అధికారి బి.మోహన్, ఐ.ఉదయ్ కుమార్, బి.సదానందం, శంకర్ దయాల్ శర్మ, సిహెచ్.రవి, బి.దేవేందర్ రెడ్డి, బషీర్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**జమ్మికుంట జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** గత 37 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 బ్యాచ్‌కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసు కోవడంతో చిన్ననాటి వింతలు విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ



విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథం, విఠల్ రావు, సత్తయ్య, బొందయ్య, బషీరోద్దీన్ గురువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం లను ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ పుట్టిన రోజు వేడుకలు

**బెల్లంపల్లి (ది క్రైమ్ న్యూస్):** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏమ్ ఎల్ ఏ వినోద్ ఆదేశాలతో, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో, బెల్లంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మత్తమారి సూరిబాబు 70.వ,, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది,
ఈకార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణం లోని వివిధ వార్డులనుండి పెద్దసంఖ్యలో నాయకుల, కార్యకర్తలు కేక్ లు కట్ చేసి, పూలమాలలతో, శాలువాలతో సన్మానించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది,
కాంగ్రెస్ నాయకులందరూ మత్తమారి సూరిబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు, ఈ కార్యక్రమంలో నాతరి స్వామి కాంగ్రెస్




పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్, గెల్లి జయరాం జిల్లా ప్రధాన కార్యదర్శి, బండి రాము, మంచిర్యాల జిల్లా సేవాదళ్ ఛైర్మన్, నహీం భాయ్, దుర్గం గోపాల్, రాజు బ్రహ్మం, పార్టీ సీనియర్ నాయకులు కంకటి శ్రీనివాస్, ముక్త రాజన్న, ఎనగందుల వెంకటేష్ , గెల్లి రాజలింగు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి.

## - బి జె పి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు...

**తాండూర్ జనవరి 19.( ది క్రైమ్ న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు డిమాండ్చేసారు. ఈ సందర్భంగా తాండూర్ మండలం లోని బోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.గత పాలకుల నిర్లక్ష్యం వలన కొన్ని సంవత్సరాల పాటు నిరీక్షణ తర్వాత రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభమైతే దానిలో ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తించి వారందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.
మీ సేవ ద్వారా ప్రజా పాలన ద్వారా ఈ రాష్ట్రంలో సుమారు 11 లక్షల మందికి పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా ప్రకటించిన జాబితాలో చాలామంది అర్హుల పేర్లు లేవని వారందరినీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



సర్వేలతో కాలయాపన చేస్తూ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, నిబంధనలు పెట్టి అర్హులకు అన్యాయం చేయవద్దని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మిగతా కులాలకు సంబంధించిన అర్హులైన పేద ప్రజల పేర్లు రేషన్ కార్డు జాబితాలో రాకపోవడంలో అంతర్యం ఏమిటని అన్నారు.కులగనణ పేరిట ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాన్ని తిప్పికొడతామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందడం కొరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపడుతున్నారని వీటి పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం దారుణమని, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో దరఖాస్తులు ఇవ్వాలని చెప్తున్నారని ఈ దరఖాస్తులను ఏమి చేస్తారని గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాని ప్రశ్నించారు.ప్రభుత్వ ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు రేషన్ కార్డు జాబితాలో చేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు.

## తాటిశెట్టి లక్ష్మీకాంతం స్మారకార్థం

# అన్నదాన కార్యక్రమం



**బెల్లంపల్లి జనవరి 19.(ది క్రైమ్ న్యూస్ ):** బెల్లంపల్లి పట్టణం కాల్ టెక్స్ ఏరియాలో రోహిత్ నందనాథ్ ఆధ్వర్యంలో వారి నానమ్మ స్మారకార్థం అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింధని ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి బ్రహ్మశ్రీ కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు డీకొండ రాజలింగం, బొడ్డు రామకృష్ణ, బొడ్డు రఘు, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారని వారు తెలియజేసారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి. జనవరి -19(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు విచారణ ప్రక్రియలో భాగంగా జిల్లా, మండల స్థాయి అధికారులు భాగస్వాములైనందున 20వ తేదిన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయి విచారణ, 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి 20వ తేదీ సోమవారం ప్రజావాణి దరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని, అధికారులు అందుబాటులో ఉండరని ఆయన పేర్కొన్నారు.

# 'వినోద భోజనంబు'లో నవ్వులు రువ్విన చంద్రపాల్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ హాస్య చిత్రాల దర్శకుడు స్వర్గీయ జంధ్యాల జయంతి సందర్బంగా హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీ ఓపెన్ ఎయిర్ థియేటర్ లో హైదరాబాద్ హ్యూమర్ క్లబ్ శనివారం రాత్రి నిర్వహించిన 'వినోద భోజనంబు' నవ్వుల నజరానా హాస్య వినోద కార్యక్రమంలో గోదావరిఖని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చంద్రపాల్ స్టాండప్ కామెడీతో ప్రేక్షకుల్లో నవ్వులు పూయించి ప్రశంసలం దుకున్నారు. నిర్వాహకులు, అతిథిలు, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, దూరదర్శన్ ప్రయోక్త ఓలేటి పార్వతీశం చంద్రపాల్ కు జ్ఞాపికను అందచేసి అభినందించారు. అనంతరం గోదావరిఖని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశాఖపట్నం ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ అధ్యక్షులు ఎం.వి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ఫేం కళాకారుడు ప్రకాష్, డేవిడ్ రాజు, కుమారితో కలిసి చంద్రపాల్ ప్రదర్శించిన కామెడీ స్కిట్స్ రాత్రి రైలు ప్రయాణం, చికెన్ సిక్స్టీ ఫైవ్, విందు భోజనం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచాయి. ఇంకా ఈ కార్యక్రమంలో శరత్ చంద్ర, వారణాసి కృష్ణ మూర్తితో పాటు హాస్య కళాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నాడు (20.01.2024) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి



(ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్...

- ముఖ్య అతిథిగా పంచాయితీ రాజ్ గ్రామీణ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క..
- శిబిరానికి సుమారు 1500 మంది హాజరు.. - ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ..
- నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదు..
- యువత బాగా చదువుకోవాలి. -10 వాలీబాల్ కిట్లు, 300 దుప్పట్లు పంపిణీ..
- వైద్య బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు.. - జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ...




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గంగారం ఏజెన్సీ మండలంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆదివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పంచాయితీ రాజ్, గ్రామీణ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతాల్లో పోలీసులు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, వాతావరణ మార్పుల వల్ల ప్రజలకు కొత్త రోగాలు వస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారని, వైద్యో నారాయణ హరి' వైద్యుడు మనకి కనిపించే నిజమైన దేవుడని మంత్రి అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు భరోసాగా ఉంటామన్నారు. పోలీసులు అంటే ప్రజలకు సేవ చేయాలని, శాంతిభద్రతలను కాపాడాలని అన్నారు. వరదల సమయంలో పోలీసుల సేవలు ఎంతో అభినందనీయం అని అన్నారు. ప్రజలకు తమేపుడు రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని చదువు ద్వారా మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న వారిని అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్క గ్రామాల నుంచి సుమారు 1500 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్లు, గ్రామస్థులకు మందులు పంపిణీ చేశారు. మెగా వైద్య శిబిరం లో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ల బృందానికి మంత్రి సీతక్క చేతుల మీదుగా శాలువా కప్పి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ





కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.బి సీఐ చంద్రమౌళి, ఎస్.ఐలు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, నర్సంపేట డాక్టర్స్ బృందం, స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలందరిలో అత్యంత అవినీతిపరునిగా రెండో స్థానం కవ్వంపల్లిదే

## - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్





**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్‌లో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ ఆద్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.... 119మంది ఎమ్మెల్యేల్లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అత్యంత అవినీతిపరుడిగా రెండవ స్థానంలో ఉన్నాడని ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సర్వేల్లోనే తేలిందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు నిర్ణయించిన విధంగానే ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రభుత్వ పథకాలకు అర్హులుగా లబ్ధిదారుల జాబితాను తయారు చేస్తున్నారన్నారు. కాబట్టి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కవ్వంపల్లి చేస్తున్న అవినీతి మోసాలను ప్రజలకు తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడానికి కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ సభ్యులను రసమయి బాలకిషన్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితా-దేవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరారెడ్డి, మాజీ జెడ్పీటీసి ఉల్లెంగుల పద్మ నాయకులు ఉల్లెంగుల ఏకానందం, ప్యాక్స్ చైర్మన్‌లు గుజ్జుల రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, అనభేరి ప్రభాకర్ రావు, పాశం అశోక్ రెడ్డి,సాయిల్ల కొంరయ్య, పోన్నం అనీల్ గౌడ్, సుదగోని సదయ్య గౌడ్, వంతడుపుల సంపత్, మాజీ సర్పంచ్లు వెంకటేశ్వర రావు, బోయిని కొంరయ్య మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** న్యూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రోడ్డు భద్రత వారోత్సవాలను జరుపుకున్నారు. సందర్భంగా ఎస్ఐ ఉపేందర్ చేతుల మీదగా వాహనాలకు స్టిక్కర్లను అంటించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. లేనిపక్షంలో వాహనాలను సీచేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్,ఏడిసిఎస్ లయన్ రేగురి వెంకన్న,పి జెడ్సె లయన్ పి.వెంకటేశ్వర్లు,జోన్ మెంబర్ లయన్ దామెర సరేస్, కోశాధికారి లయన్ శంకర్ ల ఆర్థిక సహాయంతో ట్రాఫిక్ రూల్స్ కి సంబంధించిన స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, లయన్ చిదురాల శ్రీనివాస్, గంగిశెట్టి రమేష్ కుమార్,ఆటో డ్రైవర్లు, వాహనాదారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కిరణ్



**ముత్తారం.జనవరి.19.(ది క్రైమ్ న్యూస్):** గత సంవత్సరం నుండి రైతులకు ఎన్నో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రైతు సంక్షేమ సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కిరణ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని హైదరాబాద్ లోని రైతు సంక్షేమ సేవాసంఘం కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదకరమైన రసాయన ఎరువులను వాడటం వలన భూమి విషతుల్యమవుతుందని అన్నారు. నేడు దీర్ఘకాలిక వ్యాధులు ప్రబలడానికి, భూమి విషతుల్యం కావడం కారణం అని అన్నారు. రైతు సంక్షేమ సేవాసంఘం ద్వారా రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అలవరు చుకోవాలని సూచించారు. వాణిజ్య పంటలు కాకుండా అంతర్ పంటలు, చిరు పంటలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. నకిలీ ఎరువులను, అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

# గోసంగి కుల ఆత్మీయ ఆమ్మేళనం...



**కరీంనగర్ టౌన్, జనవరి19(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనం మరియు గోసంగి రాష్ట్ర ఎన్నికలను కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించడం జరిగింది. మొదటగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమంను ప్రారంభించారు, గోసంగి కుల రాష్ట్ర అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన మల్లెల సాయి చరణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లాకు చెందిన కదాసు అరుణ్ కుమార్,అలాగే ఔషదం రవీందర్, ప్రదాన కార్యదర్శిగా నిర్మల్ జిల్లాకు చెందిన జన్నారపు రాజేష్ సమావేశానికి హాజరయినా సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. అలాగే గోసంగి కుల అభివృద్ధి కొరకు కొన్ని తీర్మానాలు చేసుకున్నారు, ప్రభుత్వాలు గోసంగి కులాన్ని గుర్తించాలని జనాబా ప్రత్తిపాధికనా రిజర్వేషన్లు కల్పించాలని రాజకీయాలలో, ఉద్యోగాలలో తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు,ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి సారయ్య, పొందుర్తి సాంబయ్య, చుంచు మల్లయ్య,దండు మహేందర్, సురభి శంకరయ్య, జాన్నారపు రాజు, కుమ్మరి రామస్వామి, సుంకరపల్లి సాయన్న,నిషని రవీందర్ తదితరులు సుమారు వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు.. కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ



**న్యూఢిల్లీ (ది క్రైమ్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ గడువు తర్వాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. స్క్రూటినీ తర్వాత 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ సీఎంల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు. మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**శామీర్ పేట, జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** కల్లుగీత కార్మిక సంఘం (కే జీ కే ఎస్) మేడ్చల్ జిల్లా నూతన క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం మండల కేంద్రం శామీర్ పేటలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వూషగౌని వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వూషగౌని వెంకట నరసయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య సేఫ్టీ కిట్లు అందించాలన్నారు. వృత్తిలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మిక కుటుంబాలకు, ప్రమాదంలో గాయాలైన కార్మికులకు బీసీ కార్పొరేషన్ నుంచి ఇవ్వవలసిన ఆర్థిక సాయం వెంటనే ఇవ్వాలని కోరారు. బీసీ కార్పొరేషన్ నుంచి ఫండ్ కేటాయించి తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు స్థాపించాలన్నారు. గౌడ కులానికి చెందిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. అదేవిధంగా వీటి సాధనకై నేడు 20న జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో నిర్వహించే నిరసనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దొంతి ఆంజనేయులు గౌడ్, శామీర్ పేట సొసైటీ ఉపాధ్యక్షుడు యాష్కి సాయి గౌడ్, డైరెక్టర్లు తూముకుంట శేఖర్ గౌడ్, బండి వెంకటేష్ గౌడ్, దేశం పవన్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, ఆప్కారి నరేష్ గౌడ్, గుల్యాగారి చంద్రశేఖర్ గౌడ్, గడ్డమీది మల్లేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.95 కోట్లు



**కాళేశ్వరం, జనవరి–19(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా సందర్శకులు భక్తులు ప్రయాణికులు ప్రజలు ఆకర్షించే విధంగా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయించాలని మరియు మంథని బస్టాండ్ విస్తరణ ఆధునికంగా మార్చడానికి 95 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపగా ఆర్టీసీ బోర్డు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క , రాష్ట్రా రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు కేటాయిస్తూ అనుమతులు జారీ చేయడం జరిగింది వారికి శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాళేశ్వరం మరియు మంథని బస్టాండ్ విస్తరణ పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4.90 కోట్ల నిధులు మంజూరు చేయడంపై మంథని నియోజకవర్గ ప్రజలు, నాయకులు ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు..



**కరీంనగర్ టౌన్, జనవరి19(ది క్రైమ్ న్యూస్):** రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 సడే భీమ్ రెడ్డి గ్రౌండ్ రాయికల్లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రికెట్ లిగ్ ను ప్రారంభించడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని శరీరధారుఢ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ముఖ్యంగా యువత చెడు మార్గాలకు వైపు వెళ్ళకుండా మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా యువత పెడదారులు పట్టకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆర్గనైజర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు శ్రీధర్ రావు జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు రవి ప్రసాద్, ట్రస్మా బాద్యులు పండుగ రమేష్ ,చెందు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం..

### - సప్తగిరి కాలనీలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, జనవరి19(ది క్రైమ్ న్యూస్):** ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రత్యక్ష పరోక్ష సహకారం లో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య నిర్వహించడం అభినంద నీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పడు న్నదించడం విశేషం అన్నారు. ప్రజాహితం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆల్ బీసీ మైనారిటీస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమం లో గుండటి శ్రీనివాస్ రెడ్డి, తాజద్దీన్, శ్రీకాంత్, సుకురద్దీన్, శంకర్, మజీద్, మాజిబ్, జ్యోతి రెడ్డి, ఖాజామియా, నాసిరద్దీన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిది..



**శామీర్ పేట, జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వారం లాంటిది. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదన్న మాజీ కార్మిక శాకా మంత్రి అన్నారు. ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం మ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా మజీద్పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని శంకరమ్మ కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 52500/- చెక్ ను కొడుకు బిక్షపతి గౌడ్కి అందజేయడం జరిగింది. మండల నాయకులు వెంకట్ రెడ్డి, గ్రామాధ్యక్షులు అబ్బగౌని శ్రీకాంత్ గౌడ్, అబ్బగౌని వెంకటయ్య గౌడ్ ఫాల్గొనరు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**శామీర్ పేట, జనవరి 19 (ది క్రైమ్ న్యూస్):** పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏ ఈ రాఘవేంద్రరావు ఓ ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి విద్యుత్ సబ్స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. సబ్ స్టేషన్లో మరమత్తుల కారణంగా ఉషార్ పల్లి, బండకాడిపల్లి, ఉద్దమర్రి, పౌల్ట్రీ ఫారమ్స్, అద్రాస్ పల్లి, యెల్లగూడా, కేశవాపూర్, వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## భూదకలన్ గ్రామంలో భీమన్న గుడి ప్రారంభోత్సవం...




**బెల్లంపల్లి జనవరి 19.( ది క్రైమ్ న్యూస్ ):** బెల్లంపల్లి మండలం బుధకలన్ గ్రామం లో భీమన్న గుడి,బోనాల పండుగ కార్యక్రమం కోలవార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా కోలవారి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్సా పోచయ్య, రాష్ట్ర నాయకులు వివిధ మండలాల నుంచి మన్నేవారు కుల సంఘం నాయకులు, బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కారుకూరి రామచందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, నియోజకవర్గ అధికార ప్రతినిధి భక్తుల రవి, మండల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని అంగరంగ వైభవంగా ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందనీ వారు తెలియజేసారు.


## మూఢనమ్మకాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు





**ముత్తారం.జనవరి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డలో రామగుండం పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్సై గోపతి నరేష్ ఆదివారంసాయంత్రంమూఢనమ్మకాలు,మధ్యపానం,రోడ్డుప్రమాదాలు,మాదకద్రవ్యాలు,సమాజంలో జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై గోపతి నరేష్ మాట్లాడుతూ చాలా గ్రామాల్లో ఇప్పటికి మాయలు, మంత్రాలు నమ్మి మోసపోతున్నారని అలాంటి వాటిని నమ్మకూడ దన్నారు. సైబర్ నేరాలు, షీటీం, హెల్మెట్వాడకంతదితరఅంశాలపై పోలీస్ కళాబృందం ప్రదర్శనల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హోం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హోం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

## వ్యాపారం

### లోన్ కట్టమని రికవరీ ఏజెంట్స్ వేధిస్తున్నారా..?

# ఈ టిప్స్‌తో సమస్య ఫసక్..!

ఇటీవల కాలంలో పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో రుణం తీసుకోవడం అనేది తప్పనిసరిగా మారింది. చాలా మంది ముందుగా వచ్చిన ఖర్చు నుంచి తప్పించుకోవడానికి అందుబాటులో ఉన్న రుణం తీసుకుంటూ ఉంటారు. అయితే దాన్ని కట్టడం నిర్లక్ష్యం చూపుతూ ఉంటారు. అయితే ఈ నేపథ్యంలో లోన్ రికవరీ చేసేందుకు ఆయా బ్యాంకులు లోన్ రికవరీ ఏజెంట్లను లోన్ తీసుకున్న వ్యక్తి వద్దకు పంపిస్తాయి. కానీ లోన్ రికవరీ చేసేందుకు వాళ్లు చేసే ప్రయత్నాలు సగటు రుణ గ్రహీతను ఇబ్బంది పెడతాయి. అయితే సాధారణంగా లోన్ రికవరీ ఏజెంట్లు రుణగ్రహీతలను వేధిస్తున్నారని తరచూ మనం మీడియాలో చూస్తూ ఉంటాం. అయితే రుణ ఎగవేత విషయంలో రుణగ్రహీతలకు కూడా చట్టపరమైన హక్కులు ఉంటాయని చాలా మందికి తెలియదు. ప్రస్తుతం బ్యాంకులు మరియు నాన్-బ్యాంకు రుణదాతలు తమ కస్టమర్ బేస్‌ను విస్తృతం చేసుకునేందుకు రుణాన్ని చాలా ఈజీగా అందిస్తున్నాయి. అయితే పెరుగుతున్న రుణాల నేపథ్యంలో నేపథ్యంలో ఆర్‌బీఐ కూడా రుణ నిబంధనలను కూడా సడలించింది. ఈ నేపథ్యంలో రుణం చెల్లించే విషయంలో రుణగ్రహీతలకు ఉండే చట్టపరమైన హక్కుల గురించి వివరాలను తెలుసుకుందాం. గత



కొంత కాలంలో రుణాల సులభంగా లభిస్తుండడంతో డిఫాల్ట్‌ల కూడా సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో రుణ వసూలుకు సంబంధించి కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. అయితే రుణ ఎగవేతదారులను ఆర్థిక సంస్థల అనవసరమైన వేధింపులు, దుర్వినియోగ ప్రవర్తన నుంచి రక్షించడానికి రిజర్వ్ బ్యాంక్ వివిధ చట్టపరమైన హక్కులను అందించింది. ఒక రుణగ్రహీత డిఫాల్టర్‌గా మారడం వల్ల ఉద్యోగ నష్టం లేదా ఇతర ఆర్థిక సమస్యల కారణమై ఉండవచ్చు. ఆర్‌బీఐ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి వేధింపుల సంఘటనలను నివారించడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రత్యేకించి కోవిడ్ అనంతర ఆర్థిక సంస్థలు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. రుణాలను రికవరీ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు రికవరీ ఏజెంట్లు కస్టమర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కస్టమర్లకు ఉన్న చట్టపరమైన హక్కుల నిపుణులు సూచనలను చూద్దాం. వేధింపుల రుజువును చూపడానికి రికవరీ ఏజెంట్ నుంచి వచ్చే అన్ని కాల్‌లు, ఇమెయిల్‌లు, మెసేజ్‌లను రికార్డ్ చేయాలి. ఈ సాక్ష్యాన్ని మీ రుణ అధికారికి లేదా రుణదాతకు సమర్పించాలి. వేధింపులు కొనసాగితే అన్ని వివరాలతో ఆర్‌బీఐకు మెయిల్ చేయడం ఉత్తమం. రుణాలు, అడ్వాన్సుల కోసం ఆర్‌బీఐకు సంబంధించిన సర్క్యులర్ మార్గదర్శక ఉల్లంఘనలు, రికవరీ ఏజెంట్ల వేధింపుల గురించి ఫిర్యాదులను కచ్చితంగా పరిష్కరిస్తుంది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో రికవరీ ఏజెంట్లను ఉపయోగించకుండా బ్యాంకులను ఆర్‌బీఐ నిషేధించే అవకాశం ఉంది. పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే ఆర్‌బీఐ ఆ బ్యాంకులపై నిషేధాన్ని పొడిగించవచ్చు. రికవరీ ఏజెంట్ స్నేహితులు, కుటుంబ సభ్యులను సంప్రదించడం ద్వారా లేదా మీ కార్యాలయంలో లేదా పరిసరాల్లో ఇబ్బందులకు గురిచేస్తే మీరు బ్యాంక్, ఏజెంట్‌పై పరువు నష్టం దావా వేయవచ్చు. రికవరీ ఏజెంట్లు అనుమతి లేకుండా మీ ఆస్తిలోకి ప్రవేశిస్తే మీరు కోర్టును కూడా ఆశ్రయించవచ్చు. మరింత కఠినమైన చర్యలు తీసుకునే ముందు మీ మొదటిగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలి. పోలీసులు సహాయం చేయకపోతే లేదా మీ ఫిర్యాదును నమోదు చేయకపోతే మీరు కోర్టు ఆశ్రయించాల్సి ఉంటుంది.

## ఆ రెండు పథకాల్లో పెట్టుబడితో అదిరే లాభాలు.. వేలల్లో పెట్టుబడితో లక్షల్లో రాబడి

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) అనేవి భారతదేశంలో పెట్టుబడిదారులు పదవీ విరమణ పథకాలుగా ఉపయోగించే రెండు గ్యారెంటీ రిటర్న్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్‌లుగా ఉన్నాయి. అయితే ఈ పథకాలకు సుదీర్ఘ లాక్-ఇన్ పీరియడ్స్ ఉన్నాయి. ప్రతి పథకంలో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సీ కింద పన్ను-మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాలు రెండూ ఈఈఈ కేటగిరీలో వస్తాయి. ఇక్కడ పెట్టుబడి, సంపాదించిన పన్ను, మెచ్యూరిటీ మొత్తం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ రెండు పథకాల్లో పెట్టుబడిపై స్థిర వడ్డీ రేట్లను అందిస్తాయి.ఈ నేపథ్యంలో ఈ రెండు పథకాల్లో రూ. 10,000 నెలవారీ పెట్టుబడిపై ఎంత రాబడి వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రైవేట్ రంగ ఉద్యోగులకు పదవీ విరమణ పథకం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తున్న పథకం 8.25 శాతం వార్షిక వడ్డీ రేటును అందిస్తుంది. కనీస బేసిక్ జీతం రూ.15,000 పొందే ఉద్యోగులు ఈపీఎఫ్ సభ్యులు కావచ్చు. ఉద్యోగికి సంబంధించిన ఈపీఎఫ్ ఖాతాలో ఖాతాదారు, ఉద్యోగి ఇద్దరూ సహకారం అందించాల్సి ఉంటుంది. కనీస సహకారం నెలకు రూ. 1,800 కాగా, గరిష్ట సహకారం ప్రాథమిక వేతనం, డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)లో 12 శాతంగా ఉంది. అలాగే యజమాని నుంచి వచ్చే 12 శాతం కంట్రిబ్యూషన్‌లో 8.33 శాతం ఉద్యోగి ఈపీఎఫ్ పింఛన్ ఖాతాకు వెళ్తే, 3.67 శాతం వారి ఎంప్లాయి పెన్షన్ ఫండ్ (ఈపీఎస్)కి వెళ్తుంది. మెచ్యూరిటీ మొత్తం పన్ను రహితం కాబట్టి ఈ రిటైర్‌మెంట్ పథకం అనేది భారతదేశంలో అత్యధిక రిటర్న్ ఇచ్చే పథకంగా మారింది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ అనేది పోస్టాఫీసు, బ్యాంకులు నిర్వహించే చిన్న పొదుపు పథకం. పోస్ట్ ఆఫీస్ పీపీఎఫ్‌లో 7.1 శాతం వార్షిక వడ్డీని అందిస్తుంది. ఈ పథకం 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో పీపీఎఫ్‌లో కనీసం రూ. 500, గరిష్టంగా రూ. 1,50,000 పెట్టుబడి పెట్టవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 చెల్లించకపోతే, పోస్ట్



ఆఫీస్ పీపీఎఫ్ ఖాతాను నిలిపివేయవచ్చు. అలాగే ఖాతా వ్యవధిని మరో ఐదేళ్ల పాటు పొడిగించవచ్చు. రూ.10 వేల పెట్టుబడితో ఈపీఎఫ్‌లో మీ నెలవారీ సహకారం రూ. 10,000 లెక్కన మీరు 15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే ఆ కాల వ్యవధిలో మీ పెట్టుబడి రూ. 18 లక్షలు అవుతుంది. 8.25 శాతం చక్రవడ్డీతో మీ మొత్తం కార్పస్ రూ. 35,96,445.50 అవుతుంది. మీరు పోస్టాఫీసు పీపీఎఫ్ ఖాతాలో నెలకు రూ. 10,000 పెట్టుబడి పెడితే 7.1 శాతం వార్షిక వడ్డీతో, 15 సంవత్సరాలలో మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 32,54,567 అవుతుంది. తద్వారా మీరు ఈపీఎఫ్‌లో రూ. 3,41,878.5 ఎక్కువగా పొందవచ్చు. అయితే పీపీఎఫ్ పెట్టుబడి అనేది మీరు 15 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఈపీఎఫ్ అనేది రిటైర్‌మెంట్ పథకం, మెచ్యూరిటీ వయస్సు 60గా ఉంది. అయితే ఈ రెండు పథకాలు పాక్షిక ఉపసంహరణల ఎంపికను అందిస్తాయి.

## ఫార్చ్యూనర్‌కు పోటీగా నిస్సాన్ నయా కార్ లాంచ్.. తక్కువ ధరలోనే మెంటల్ ఎక్కే ఫీచర్లు



భారతదేశ ఆటో మొబైల్ మార్కెట్‌లో టయోటా ఫార్చ్యూనర్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్. ఈ కారును ఎక్కువగా రాజకీయ నాయకులు అమితంగా ఇష్టపడతారు. మార్కెట్‌లో అధునాతన ఫీచర్లతో ఎన్ని కార్లు వచ్చినా ఈ కారు సేల్స్ మాత్రం పడలేదంటే ఫార్చ్యూనర్ క్రేజ్‌ను మనం అర్థం చేసుకోవచ్చు. అయితే తాజాగా ఫార్చ్యూనర్ కారుకు పోటీగా నిస్సాన్ మోటార్ ఇండియా ఎక్స్ ట్రైల్ పేరుతో జూలై 17న సరికొత్త కారును మార్కెట్‌లో లాంచ్ చేసింది. ఎక్స్-ట్రయిల్ ఫోర్త్ జనరేషన్ సీబీయూతో వస్తుందని కంపెనీ ప్రకటించింది. సీబీయూతో మాగ్నైట్ తర్వాత నిస్సాన్ కార్లలో ఎక్స్-ట్రైల్ రెండో కారుగా నిలిచింది. ఈ కారు భారత మార్కెట్లో స్కోడా కొడియాక్, జీప్ మెరిడియన్, టయోటా ఫార్చ్యూనర్, ఎంజీ గ్లోస్టర్లకు పోటీగా నిలుస్తుందని నిస్సాన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిస్సాన్ ఎక్స్-ట్రయల్ గురించి వివరాలను తెలుసుకుందాం. నిస్సాన్ ఎక్స్ ట్రైల్ ఇండియన్ మార్కెట్లో మూడు రంగులలో అందుబాటులో ఉంటుంది. సాలిడ్ వైట్, డైమండ్ బ్లాక్, షాంపైన్ సిల్వర్ రంగుల్లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉంటాయి. నిస్సాన్ ఎక్స్-ట్రైల్‌లో 1.5 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది గరిష్టంగా 162 బీహెచ్‌పీ శక్తిని, 300 ఎన్ఎం గరిష్ట టార్క్ అవుట్‌పుట్‌ను విడుదల చేస్తుంది. ఇది సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌తో వస్తుంది. అలాగే 12వీ మైల్డ్-హైబ్రిడ్ సిస్టమ్ కూడా ఉంది. ఫీచర్ల విషయానికొస్తే, ఎక్స్-ట్రైల్ డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, డిజిటల్ డ్రైవర్స్ డిస్ ప్లే, వైర్లెస్ ఛార్జర్, ఇంజిన్ స్టార్ట్/స్టాప్ చేయడానికి పుష్ బటన్‌తో కూడిన కీలెస్ ఎంట్రీ, క్రూయిజ్ కంట్రోల్, మల్టీ-ఫంక్షన్ స్టీరింగ్ వీల్ వంటి వాటితో అధునాతంగా ఉంటుంది. నిస్సాన్ ఎక్స్-ట్రైల్‌లో భద్రతా ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. ఆటోమేటిక్ వైపర్లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360-డిగ్రీ కెమెరా, ఏడు ఎయిర్ బ్యాగ్లు, ట్రాక్షన్ కంట్రోల్, పరిమిత-స్లిప్ డిఫరెన్షియల్ ఫీచర్లు మరింత ఆకర్షిస్తాయి. ఎక్స్ -ట్రైల్ పొడవు 4,680 ఎంఎం, వెడల్పు 1,840 ఎంఎం, ఎత్తు 1,725 ఎంఎంగా ఉంది. అలాగే వీలే బేస్ 2,705 మి.మీగా ఉండగా ఈ కారు 7-సీటర్ ఎస్‌యూవీగా ఉంది. 5.5 మీటర్ల టర్నింగ్ రేడియస్, 210 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ రైడర్లను మరింత ఆకర్షిస్తుంది. ఎక్స్-ట్రైల్ సుమారు 40 లక్షల (ఎక్స్-షోరూమ్) మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మీ పీఎఫ్ అకౌంట్‌లో డబ్బులు పడుతున్నాయా, లేదా.? ఇలా తెలుసుకోండి..

ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ ఖాతాపై అవగాహన ఉండే ఉంటుంది. ఉద్యోగికి వచ్చే జీతంలో కొత్త మొత్తాన్ని ప్రతీ నెల ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) అకౌంట్‌కు జమ చేస్తుంటారు. ఇది కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో ఉంటుంది. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక భరోసా ఉండేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మధ్యలో ఏవైనా అత్యవసర ఆర్థిక పరిస్థితులు వచ్చినా పీఎఫ్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇంతకీ పీఎఫ్ అకౌంట్‌లో ఎంత అమౌంట్ ఉంది.? ప్రతీ నెల అసలు ఎంత అమౌంట్ యాడ్ అవుతుంది.? లాంటి వివరాలు తెలుసుకోవాలని చాలా మందికి ఉంటుంది. పీఎఫ్ బ్యాలన్స్‌తోపాటు ఎంత అమౌంట్ యాడ్ అవుతుంది లాంటి వివరాలు తెలుసుకునేందుకు 4 మార్గాలు ఉంటాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిజానికి ప్రతీ ఉద్యోగికి పీఎఫ్ అకౌంట్ కచ్చితంగా ఉంటుంది. ఇందుకోసం ముందుగా పీఎఫ్ అకౌంట్‌కి మీ మొబైల్ నంబర్‌ను లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారానే పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు. ఒక ఎస్ఎమ్ఎస్ ద్వారా మీ పీఎఫ్ బ్యాలెన్స్ ఎంత ఉందో తెలుసుకోవచ్చు. అయితే ఇందుకు ముందు మీ ఫోన్ నెంబర్‌తో రిజిస్టర్ అయి ఉండాలి. మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్ నుంచి 7738299899కి అని ఎస్ఎంఎస్ పంపించాలి. దీంతో వెంటనే మీ ఈపీఎఫ్ అకౌంట్ సహా అందులోని బ్యాలెన్స్ వివరాలు మీకు మెసేజ్ రూపంలో వస్తాయి. ఇక మిస్డ్ కాల్ ద్వారా కూడా మీ పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు. ఇందుకోసం మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్ నుంచి 9966044425కు మిస్డ్ ఇస్తే చాలు. వెంటనే మీకు పీఎఫ్ బ్యాలన్స్ వివరాలతో కూడిన మెసేజ్ వస్తుంది. వెబ్‌సైట్ ద్వారా కూడా బ్యాలెన్స్ వివరాలు తెలుసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ఈపీఎఫ్ఓ అధికారిక వెబ్‌సైట్ లోకి వెళ్లాలి. అనంతరం హోమ్ పేజీలో సర్వీసెస్ ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకొని పై క్లిక్ చేయాలి. తర్వాత పాస్‌బుక్‌ను సెలక్ట్ చేసుకోవాలి. ఇక ఆ తర్వాత మీ నెంబర్, పాస్ వర్డ్ ఎంటర్ చేయాలి. దీంతో మీ పీఎఫ్ అమౌంట్‌కు సంబంధించి పూర్తి వివరాలు సవివరంగా కనిపిస్తాయి. మీరు గతంలో పనిచేసిన సంస్థలకు సంబంధించిన పీఎఫ్ అమౌంట్ కూడా కనిపిస్తుంది. ఉమంగ్ మొబైల్ యాప్ ద్వారా కూడా పీఎఫ్ అకౌంట్ వివరాలను తెలుసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ప్లేస్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం యాప్‌ను ఓపెన్ చేసి పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత ఆప్షన్ ఎంచుకొని.. మీ నంబర్, పాస్‌వర్ ఎంటర్ చేయాలి. వెంటనే మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయగానే మీ పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలన్నీ తెలుసుకోవచ్చు.




## టికెట్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉండగా రైలు ప్రయాణం చేస్తున్నారా? ఇక బాదుడే.. రైల్వే కొత్త రూల్స్



కన్ఫర్మ్ టిక్కెట్లు లేని వ్యక్తులు రిజర్వేషన్ కోచ్‌లోకి ప్రవేశించి అక్కడి ప్రయాణికులకు చిరాకు తెప్పిస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. స్లీపర్ కోచ్‌లో వేరొకరు బుక్ చేసిన సీటులో కూర్చోవడం, అక్కడే నిలబడటం మొదలైన సంఘటనలు రైలు ప్రయాణాన్ని చికాకు పెడతాయి. దీన్ని నివారించేందుకు రైల్వే శాఖ కొత్త నిబంధనను రూపొందించింది. వెయిటింగ్ టిక్కెట్లు కలిగి ఉన్న ప్రయాణికులు టిక్కెట్‌ను ధృవీకరించకుండా రిజర్వ్ కోచ్‌లోకి ప్రవేశించరాదని మార్గదర్శకాలలో స్పష్టంగా పేర్కొనబడింది. వెయిటింగ్ టికెట్ హోల్డర్ రిజర్వ్ కోచ్‌కి వెళితే ఏమవుతుంది? మీ వెయిటింగ్ టికెట్స్ హోల్డర్లు రిజర్వేషన్ కోచ్‌లోకి వెళ్లలేరు. అలా వెళ్లినట్లయితే వారికి జరిమానా విధిస్తారు టీటీ. పెనాల్టీ మొత్తం కనీసం రూ. 440 ఉంటుంది. రైలు టిక్కెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. కొనుగోలు చేయవచ్చు. టిక్కెట్లను కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు. కౌంటర్‌లో టికెట్ తీసుకునేటప్పుడు కన్ఫర్మ్ టికెట్ లేకపోతే, వెయిటింగ్ టికెట్ పొందే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేస్తున్నప్పుడు కూడా, కన్ఫర్మ్ సీట్ లేకపోతే, మీరు వెయిటింగ్ టికెట్ పొందవచ్చు. రైలు ప్రయాణం రోజున కూడా ఈ వెయిటింగ్ టికెట్ కన్ఫర్మ్ కాకపోతే ఆ డబ్బు తిరిగి పొందుతారు. ఈ వెయిటింగ్ టిక్కెట్లను నివారించేందుకు రైల్వే శాఖ ప్లాన్ ఏంటి? భారతీయ రైల్వే ఒక రోజులో 10,754 రైలు ట్రిప్పులను నడుపుతోంది. అంటే రైళు ఎన్నిసార్లు తిరుగుతాయి.. ఒక సంవత్సరంలో ప్రజలు చేసిన మొత్తం రైలు ప్రయాణం 700 కోట్లు. అయినా కూడా వెయిటింగ్ టికెట్ సమస్య వేధిస్తోంది. అంటే రైళ్ల సంఖ్య పెరగాలి. ఈ సమస్యను పరిష్కరించేందుకు రైల్వే శాఖ ప్రయత్నిస్తోంది. అలాగే, మూడేళ్లలో 3,000 కొత్త రైళ్లను ప్రారంభించాలని యోచిస్తోంది. వెయిట్‌లిస్టింగ్ సమస్యను పరిష్కరించడంలో ఇది సహాయపడవచ్చు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గతేడాది కూడా ఇదే అంశంపై మాట్లాడారు. ఇది 30% పెరిగితే, వెయిట్‌లిస్టింగ్ దాదాపు సున్నా అవుతుంది. బుక్ చేసిన దాదాపు అన్ని టిక్కెట్లు కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లు ఉంటాయి. వెయిటింగ్ టికెట్ అనే సమస్య ఉండకుండా పోతుందని రైల్వే భావిస్తోంది.

## అన్ లిమిటెడ్ 5జీ డేటా కోసం ఎయిర్ టెల్ కొత్త డేటా బూస్టర్లు ఇవి.. రూ. 51 నుంచి ప్లాన్లు ప్రారంభం..




దేశంలోని ప్రముఖ టెలికాం కంపెనీల్లో ఒకటైె భారతీ ఎయిర్ టెల్ కొత్త 5జీ డేటా బూస్టర్లను ప్రారంభించింది. ఇప్పటి వరకూ కేవలం 2జీబీ కన్నా ఎక్కువ రోజువారీ డేటాను ప్లాన్లకు మాత్రమే పరిమితం చేసిన 5జీ డేటా యాక్సెస్ ను ఇప్పుడు అంతకన్నా తక్కువ డేటా ప్లాన్ల వినియోగదారులకు అందించేందుకు ఈ కొత్త డేటా బూస్టర్లను తీసుకొచ్చింది. ఈ కొత్త డేటా బూస్టర్ల సాయంతో 1జీబీ, 1.5జీబీ రోజు వారీ డేటా ప్లాన్లు ఉన్న కస్టమర్లు కూడా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ కొత్త డేటా బూస్టర్ల ప్యాక్లు రూ. 51, రూ. 101, రూ. 151కి అందుబాటులో ఉన్నాయి. ఈ పాక్ లు 3జీబీ, 6జీబీ, 9జీబీ డేటాను అందిస్తాయి. ఇవి కేవలం డేటా బూస్టర్లు మాత్రమే అన్న విషయాన్ని గుర్తించాలి. దీని వ్యాలిడిటీ ఇప్పటికే వినియోగిస్తున్న 5జీ బేస్ ప్లాన్ ఆధారంగానే ఉంటుంది. వినియోగదారులు నిరంతరాయంగా ఇంటర్నెట్ ను వినియోగించేందుకు వీలుగా ఈ డేటా బూస్టర్ ప్యాక్ లను తీసుకొచ్చినట్లు ఎయిర్ టెల్ ప్రకటించింది. డేటా బూస్టర్ ప్లాన్ల వివరాలు ఇవి.. ఎయిర్ టెల్ రూ. 51 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 3జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది. ఎయిర్ టెల్ రూ. 101 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 6జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది. ఎయిర్ టెల్ రూ. 151 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 9జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది. మరికొన్ని ప్లాన్లు.. ఎయిర్ టెల్ 5జీ సేవలను విస్తరించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే ఈ డేటా బూస్టర్లు ప్రవేశపెట్టింది. వీటికి అదనంగా మరికొన్ని 5జీ డేటా ప్లాన్లను కూడా తీసుకొచ్చింది. రూ. 249 నుంచి ఈ ప్లాన్లను ప్రారంభిస్తోంది. వీటిల్లో కొన్ని పోస్ట్ పెయిడ్ ప్లాన్లు కూడా ఉన్నాయి. ఇవి రూ. 449 నుంచి ప్రారంభమవుతున్నాయి. రిలయన్స్ జియోతో పోటీ.. మన దేశంలో టెలికాం కంపెనీల్లో రిలయన్స్ జియో, ఎయిర్ టెల్ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఈ క్రమంలో ఎయిర్ టెల్ ఈ డేటా బూస్టర్లను తీసుకొచ్చింది. ఇప్పటికే జియో నుంచి ఈ 5జీ డేటా బూస్టర్లు అందుబాటులో ఉన్నాయి. 1జీబీ, 1.5జీబీ రోజువారీ మొబైల్ డేటాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్లకు యాడ్ ఆన్ గా ఈ డేటా బూస్టర్లను అందిస్తోంది. వీటి ధరలు రూ. 51, రూ. 101, రూ. 151 ధరతో ఈ ప్లాన్లు జియో వెబ్ సైట్ లేదా యాప్ లో అందుబాటులో ఉన్నాయి. ఇవి వరుసగా 3జీబీ, 6జీబీ, 9జీబీ యాడ్ డేటాను అందిస్తాయి. రూ. 479, రూ. 1899 ప్రీపెయిడ్ బేస్ ప్లాన్ యాక్టివ్ లో ఉన్న వినియోగదారులకు మాత్రమే ఈ డేటా బూస్టర్లు జియో అందిస్తోంది.



# మనం మేందు జాగ్రత్త పడాలి

## క్యాస్టింగ్ కౌచ్‌పై ఆదాశర్మ

ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అంశంపై అదా శర్మ స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఎప్పుడైన క్యాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొన్నారా..? అన్న ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. 'నిజం చెప్పాలంటే.. నేను నేల మీదనే కూర్చున్నాను.. సోఫా(కౌచ్)లో కూర్చోవాలని అనుకోలేదు' అన్నారు. 'మనం సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. ఎవరైనా మనతో తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి. ఆ సమయంలో మనం ఏం చేయాలనేదానిపైనే దృష్టి పెట్టాలి. పక్కవారి అభిప్రాయాలను తీసుకోకూడదు. ఏ రంగంలోనైనా సపోర్ట్ నెట్‌వర్క్ కలిగి ఉండడం ముఖ్యం. నాకు మద్దతు ఇచ్చేవారు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నందుకు సంతోషిస్తున్నాను' అని వివరించారు. 2008 నుంచి ప్రారంభమైన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నట్లు అదా వివరించారు. ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు సాగినట్లు చెప్పారు. 'హార్ట్ ఎటాక్'తో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు నటి అదాశర్మ. 'సన్నాఫ్ సత్యమూర్తి', 'గరం', 'క్షణం', 'కల్కి' చిత్రాల్లో నటించారు. గతేడాది విడుదలైన 'కేరళ స్టోరీ' ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అదా నటించిన 'ది గేమ్ ఆఫ్ గిర్గిత్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.





# మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్

యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపథ్యంలోనే తన నెక్స్ట్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్స్ట్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ఫ్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబందించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.



# రామ్‌చరణ్ మూవీలో బిగ్‌బి

ఆర్‌ఆర్‌ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావాళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో హైప్ నెక్స్ట్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్ కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.





# నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో మరో మూవీ

ఇటీవలే సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని. ఆగస్టు 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వచ్చిన చిత్రం అంటే సుందరానికి. ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే రెండోసారి వచ్చిన సరిపోదా శనివారం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే నాని, వివేక్ ఆత్రేయ ముచ్చటగా మూడో సినిమా చేయబోతున్నారా..? అంటే తాజా అప్‌డేట్ అవుననే చెబుతోంది. ఈ మూవీ సక్సెస్ మీట్‌లో నాని మాట్లాడుతూ.. సినిమాను విజయవంతం చేసిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశాడు. అంతేకాదు తాను వివేక్ ఆత్రేయతో మరో సినిమా కూడా చేయబోతున్నానని ప్రకటించాడు. రాబోయే సినిమా కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతుందని కూడా చెప్పి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ఈ కామెంట్స్‌తో నానిని ఇక ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్‌లో చూసే యొచ్చని తెగ సంబరాలు చేసుకుంటు న్నారు అభిమానులు, మూవీ లవర్స్. నాని ఇప్పటికే హిట్ 3 సినిమా ప్రకటించాడని తెలిసిందే. హిట్ ప్రాంఛైజీలో శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మే 1 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా చేయబోతుండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.






# ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్

సాయి దుర్గ తేజ్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రోహిత్ కేపీ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది. మేకర్స్ చాలా రోజుల తర్వాత కొత్త అప్‌డేట్ అందించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోన్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఐశ్వర్యలక్ష్మికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తూ.. వసంత పాత్ర లుక్ షేర్ చేశారు. నిర్మానుష్య ప్రదేశంలో కనిపిస్తున్న ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో సాయి తేజ్ ఒక యోధుడి పాత్రలో నటిస్తున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ప్రస్తుతం ఈమూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది.

# చిత్రసీమకు మరో వారసుడు

## ఎంట్రీ ఇచ్చిన బాలయ్య తనయుడు మోక్షజ్ఞ

నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సమయం వచ్చేసింది. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం చేశారు. యంగ్ ప్రశాంత్ వర్మ బాలయ్య కుమారుడిని వెండితెరకు పరిచయం చేయనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'సింబా ఈజ్ కమింగ్' అంటూ మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా సినిమాలో ఆయన లుక్‌ను విడుదల చేశారు. దీంతో అభిమానులు విషెస్ చెబుతున్నారు. తొలి సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.రెండు రోజులుగా ప్రశాంత్ వర్మ వరుస పోస్ట్‌లతో మోక్షజ్ఞ ఎంట్రీ గురించి హింట్ ఇస్తూ వచ్చారు. 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది', 'వారసత్వాన్ని ముందుకుతీసుకెళ్లే అద్భుత క్షణం' అంటూ వరుస పోస్ట్‌లు పెట్టారు. తాజాగా మోక్షజ్ఞ లుక్‌ను పంచుకొని తన తర్వాత సినిమా హీరో అంటూ బాలయ్య వారసుడిని పరిచయం చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్‌గా రానున్న సినిమాలో మోక్షజ్ఞ అలరించనున్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఏడాదికి ఒక సినిమా కచ్చితంగా విడుదల చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పుడు ఈ సినిమా కథ ఏమై ఉంటుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com